

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 10, జూలై, 2025




# హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న 'మోడీ సర్కార్'పై తిరగబడాలి
- ప్రైవేటీకరణ ముప్పునుంచి ప్రభుత్వ సంస్థలను రక్షించుకుందాం
- కార్మికులు, కర్షకులు, ఉద్యోగులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న కేంద్రం
- విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా, మచ్చ వెంకటేశ్వర్లులు
- కొత్తగూడెంలో భారీ ర్యాలీ..విజయవంతమైన సార్వత్రిక సమ్మె



కొత్తగూడెం ఆర్ సీ, సూర్య(మేజర్ న్యూస్)- కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. 2వ పేజీలో...

## బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు
- మంత్రి పొంగులేటి ఆశీస్సులు, దయాకర్ రెడ్డి సహకారంతో పదవి వరించిందని వెల్లడి





ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్ (పీఎస్ఆర్ యూత్) నాయకుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండురోజుల క్రితం జరిగిన కమిటీ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి అనంగు అనుచరుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. తాను దైవంగా భావించే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) ఆశీస్సులు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సహకరంతోనే ఈ పదవి తనను వరించినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదలు తెలిపారు.



## ప్రతి వ్యక్తి ఒక మొక్కని నాటాలి ఎమ్మెల్యే రాగమయి

మండల పాడు నర్సరీని పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : అటవీ శాఖ నర్సరీని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్‌లు బుధవారం పరిశీలించారు. పెనుబల్లి మండలం మండలపాడు గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీ లో పెంచిన అన్ని రకాల మొక్కలను పరిశీలించారు. ప్రతి వ్యక్తి తప్పకుండ ఒక మొక్క నాటాలి అని, కుటుంబంలో ఏదైనా శుభ కార్యక్రమం రోజు తీపి గుర్తుగా లేదా చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ వారి జ్ఞాపకార్థంగా ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో గాని ఒక మొక్కని నాటడం అలవాటు చేసుకోవాలని కోరారు. 2లో

## పట్టుపడ్డ గంజాయి ముఠా..





- చాకచక్యంగా పట్టుకున్న కల్లూరు పోలీసులు
- ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్న ఎస్పై డి.హరిత

2లో



## మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన...

- మండలాల వారీగా ఆధార్ క్యాంపులు
- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

2లో

# హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం





మొదటి పేజీ తరువాయి

కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600లు కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టుబడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌని మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుపడ్డ గంజాయి ముఠా...



**కల్లూరు జులై09(సూర్య న్యూస్) :** కల్లూరు పట్టణంలో గంజాయి ముఠా అరెస్టు కలకలం రేపింది కల్లూరు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు యువకులు అనుమానస్పదంగా కనిపించి పోలీసులను చూసి బైకులపై పరారు అవుతుంటే అనుమానంతో చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారిని విచారించగా గంజాయి అదుపులోకి తీసుకున్నారు. బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి రఘు తెలిపిన వివరాల ప్రకారం జులై 8వ తేదీన మధ్యాహ్నం సమయంలో కల్లూరు ఎస్సై డి.హరిత ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా లక్ష్మీపురం రోడ్లో గల సొసైటీ బిల్డింగ్ వెనకాల చెరువు కట్ట వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమాన స్పందనంగా ఉండి, పోలీసు వారి సైరన్ విని ఒక్కసారిగా కంగారుపడి రెండు ద్విచక్ర వాహనాలపై పారిపోతుండగా పోలీసు వారు చౌకచక్యంగా వారిని వెంబడించి అదుపులో తీసుకున్నారు. ఈ ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు కల్లూరు మండలానికి చెందిన వ్యక్తిగా మిగిలిన ఇద్దరు మణుగూరు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరు గత కొంతకాల నుంచి గంజాయి సేవించుటతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని కొనుగోలు చేసి కొంత మొత్తం వారు త్రాగటానికి ఉంచుకొని, మిగతా దానిని గంజాయి కి అలవాటు పడ్డ తోటి స్నేహితులకు పరిచయమైన వారికి చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రూ 200-300 రూపాయలకు అమ్మేవారిమని వారు తెలిపారు. పట్టుబడిన వారిలో షేక్ హమీద్ కల్లూరు కి చెందిన వ్యక్తిగా, షేక్ అభిబ్ పాషా మణుగూరు చెందిన వ్యక్తి, మీడియం గోవింద్ మణుగూరు కి చెందిన వ్యక్తి, వీరిని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రం నుంచి మల్కనగిరి జిల్లా చెందిన కందుకూరు గ్రామంలో ఓ వ్యక్తి దగ్గర సుమారు కేజీ గంజాయి రూ 3500 రూపాయలకు కొనుగోలు చేసి, వాటిని గంజాయి అలవాటు ఉన్న యువకులు విక్రయించడం జరుగుతుందని, గంజాయిని పెద్ద మొత్తంలో తెచ్చి అమ్మితే మంచి లాభాలు వస్తాయని గ్రహించి 10 రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై ఒడిశా రాష్ట్రం వెళ్లి సుమారు నాలుగు కిలోల గంజాయి తెచ్చి దీనిలో షేక్ హమీద్ రెండు కిలోలు తీసుకోగా, మిగిలిన ఇద్దరు వ్యక్తులు చెరో రెండు కిలోలు తీసుకునేవారు. దీనిలో హమీద్ వాటాగా వచ్చిన దానిని అతని వద్ద తరచుగా గంజాయి 19 మంది వ్యక్తులు తీసుకునేవారని తెలిపారు. వారి పేర్లు గడ్డం ప్రశాంత్ వి. ఎం బంజారా, శివ, రామకృష్ణ టేకులపల్లి, బ్రహ్మ తేజ వి.ఎం.బంజర, శ్రీకాంత్ గంగాదేవి పాడు, హరి వి. ఎం.బంజర, డి ఏ సాయి వి. ఎం.బంజర, గుండ్ల శివ, బొట్టు చందు గోపాలకుంట కల్లూరు, సుభాష్ అంబేద్కర్ నగర్ కల్లూరు, విష్ణు ఎన్టీఆర్ నగర్ తల్లాడ, కార్తీక్ హరి , తల్లాడ, వంగాల మణికంఠ పుల్లయ్య బంజారా, రఘు అంజనాపురం తల్లాడ, చింటూ, గోపి వేంసూర్, ఆసిఫ్ కల్లూరు. వీరు 19 మంది వ్యక్తులు చిన్నచిన్న పేపర్లో పొట్లాలుగా చేసి రూ 300 ఒక్కొక్క ప్యాకెట్ చొప్పున అమ్మే వారిని, ఇంకా అమిత్ వద్ద కొంత గంజాయి మాత్రమే ఉంది అని, కల్లూరు పట్టణంలో డిమాండ్ ఎక్కువగా ఉందని హమీద్ ఈ విషయాన్ని మణుగూరు పట్టణానికి చెందిన హబీబ్ కు మరియు గోవింద కు తెలపగా వారు ఇంకా అరకిలో పైనే గంజాయి ఉందని హమీద్ తెలిపారు. ఆ వ్యక్తి దానిని కల్లూరు తెస్తే ఇక్కడ వెంటనే అమ్మి వచ్చిన డబ్బులతో మరల ఒరిస్సా వెళ్లి కొనుగోలు చేయొచ్చు అని వారు ముగ్గురు మాట్లాడుకున్నారు. దీనికి ఒప్పుకున్న మణుగూరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వద్ద మిగిలి ఉన్న గంజాయిని తీసుకొని ద్విచక్ర వాహనంపై ఉదయం కల్లూరు కి రాగా హమీద్ ద్విచక్ర వాహనంపై కల్లూరు గ్రామ శివారు యందు వారు ఎప్పుడు కలిసే ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘ కార్యాలయం వెనక వేపు గల చెరువు కట్ట, లక్ష్మీపురం రోడ్డు వద్దకు వచ్చి వారిని కలిసి వారి వద్ద నుండి గంజాయి తీసుకుందామనే లోపే పోలీసు వారు పట్టుకున్నారని వారు తెలిపారు. దానితో పోలీసు వారు మధ్యవర్తులను పిలిచి పంచనామా ద్వారా ముగ్గురిని విచారించి వారి వద్ద నుండి 822 గ్రాముల గంజాయి సుమారు రూ. 24,600 వేల విలువైన గంజాయి మరియు రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసాము అని వారు తెలిపారు. అలాగే ముద్దాయి హమీద్ నుంచి ఎవరైతే కొనుగోలు చేస్తున్నారు వారి కోసం సిఐ ముత్తు లింగయ్య, ఎస్ఐ హరిత ఆధ్వర్యంలో గాలింపు చేస్తామని ఏసిపి రఘు తెలిపారు. చెడు వ్యసనాలు బారిన పడ్డ మంచి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని నిషేధిత గంజాయి డ్రగ్స్ అమ్మేవారి పట్ల చైతన్యముతో ఉండి పోలీసు వారికి సహకారం ఇవ్వాలని వారు తెలిపారు. కల్లూరు సీఐ ముత్తు లింగయ్య, ఎస్సై డి.హరిత ను మరియు పోలీస్ సిబ్బందిని ఏసీపీ రఘు అభినందించారు.



# ప్రతి వ్యక్తి ఒక మొక్కని నాటాలి - ఎమ్మెల్యే రాగమయి

మొదటి పేజీ తరువాయి

ప్రకృతిని మనం కాపాడుకోవాలని తెలియజేసారు. వన మహోత్సవ కార్యక్రమంలో ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని మండలాల్లో మీ గ్రామాల్లో, పట్టణాల్లో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని మన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఫ్డిఓ, అటవీ శాఖ అధికారులు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ రాధాకృష్ణ, దొంతు మాధవరావు, మేకతోటి కాంతయ్య, మండల పాడు కాంగ్రెస్ నాయకులు పోతురాజు కిషోర్, గాయం శ్రీను, ఆదినారాయణ, సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియు, వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ, వామపక్ష కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గంపాడు, సారపాక ప్రాంతాలలో భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా సిపియం కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, దశాబ్దాల కాలముగా ఎన్నో పోరాటల ఫలితముగా సాదించుకున్న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా, కేంద్రంలో మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేస్తు 4 లేబర్ కోడ్లగా తెచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేసే ప్రయత్నం ముమ్మరంగా చేస్తుందని ఆయన అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్లు అమలైతే కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కోల్పోతారని ఆయన అన్నారు. అదేవిధంగా సిఐ టియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ ఈ కోడ్లు అమలైతే ప్రభుత్వాలకు కార్పోరేట్ శక్తులకు బడా పెట్టుబడి దారులకు అన్ని అవకాశాలు కార్మికులపై యాజమాన్యానికి అన్ని రకాల హక్కులు పొందుతారని ఆయన అన్నారు. కార్మికులకు ప్రమాదాలు జరిగితే కార్మికులు యాజమాన్యాన్ని అడిగే హక్కు ను కోల్పోతారని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10 గంటల నుండి 12 గంట లకు పని గంటలు పెంచుతున్నారని, ఇప్పటికే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బిజెపి రాష్ట్రాలలో 12 గంటల పని జీఓని అమలు చేసిందని, ఈ కోడ్లను రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యా రాము, ఐద్వా మండల అధ్యక్షురాలు పి సరోజిని, రైతు సంఘం అధ్యక్షులు కె నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సం ఘం అధ్యక్షురాలు అబీదా, కెవిపిఎస్ మండల కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఐటిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షు. లు పూర్ణ, ఐటిసి కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సె క్రటరీ పాషా, అధ్యక్షులు వెంకటరెడ్డి, గోపాలరావు, సిపిఐ ఎల్ మాస్లైన్ మండల కార్యదర్శి బి. మల్సూరు, రాంబిక్షం, సిపిఐ మండల కార్యద ర్శి సప్పు నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, ముమ్వా వెంకటేశ్వర్లు, ఏఐటీయుసి అధ్యక్షులు సింగంనేని ప్రసాద్, సుబ్బారెడ్డి, సీతారామిరెడ్డి, భిక్షం, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ, ఆషా వర్కర్లు, బిల్డింగు రంగం, గ్రామ పంచాయితీ రంగం, మిద్దేడేమిల్స్, ఆటో, హమాలీ యూనియన్ వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హరిహర క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు

**ఇల్లందు, సూర్య మే(జర్ న్యూస్)-** స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ మాస శుక్ల పౌర్ణమి గురువారం గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శ్రీహరి హర క్షేత్రంలో శ్రీ సాయిబాబా దేవస్థానములో స్వామివారికి ఉదయం 7గం"లకుపంచామృత అభిషేకాలు జరుగుననీ ఆలయ కమిటీ చైర్మెన్ జి. సదానందం తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం12 గం"లకు అన్నప్రసాద వితరణ నిర్వహించబడుననీ తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అధితులుగా ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య దంపతులు విచ్చేయునున్నారనీ పేర్కొన్నారు. కనుక భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనగలరనీ కోరారు.

# ఈనెల 16న అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** విప్లవోద్యమంలో నిస్వార్థంగా ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న, రాయల చంద్రశేఖర్, గండి యాదన్నల విప్లవ పోరాట స్ఫూర్తిని ఇల్లెందు ప్రాంత ప్రజలు కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ పిలుపునిచ్చారు. ఇల్లందు పట్టణం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్‌లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 16న రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో స్మారక స్థూపాల ఆవిష్కరణసభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం, వారి హక్కుల కోసం, కూడు,గూడు, నీడ,భూమి కావాలని విప్లవ మార్గంలో ప్రయాణించే క్రమంలో పోలీసు నిర్బంధాలు, జైలు జీవితం, రౌడీ మూకల దాడులు ఎదుర్కొంటూ కష్టాలు,కన్నీళ్లు,కడగండ్లను భరించి ప్రజా అభివృద్ధి కోసం ఆనాడు సాయుధ మార్గాన్ని ఎంచుకొని పీడిత ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. నోరులేని ఆదివాసీలు, దళితులు ఇతర పేద వర్గాలు దోపిడికి గురవుతుంటే వారికి ప్రశ్నించడం నేర్పించారన్నారు. భూమిలేని పేదలకు భూమి పంచారని, కూలి రేట్లు, తునికాకు రేట్లు, అధిక ధరల నియంత్రణ కోసం పోరాడారనీ, వడ్డీ వ్యాపారస్తుల నడ్డి విరిచారనీ, ఊళ్ళల్లో బడులను పెట్టించారనీ,దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి పోరాడారనీ,ఆ క్రమంలోనే జీర్ణించుకోలేని ఆనాటి ప్రభుత్వం ఎల్లన్నను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేశారనీ తెలిపారు. ఎల్లన్న ఆశలను కొనసాగస్తామని రాయల చంద్రశేఖర్ గండి యాదన్నలతోపాటు అనేకమంది విప్లవోధ్యమంలో పనిచేసి అమరులయ్యారని, ఆ అమరుల ఆశయాల వెలుగులో నేటితరం ప్రయాణించి నేటి పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరుల సాక్షిగా ఏజెన్సీ ప్రజలకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు దక్కాలని ఏకం కావలసిన అవసరం ఉందని వారు తెలియజేశారు. అందుకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ముందు అడుగు వేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు,ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈ శంశంకర్ మాట్లాడారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఆర్ బోస్ వాంకుడోత్ అజయ్, పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయ వెంకన్న, టియుసిఐ ఏరియా కమిటీ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, గురునాథం, రఘు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిట్ట సుదర్శన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన తీన్మార్ మల్లన్న



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** దుండగుల దాడిలో గాయపడ్డ ఇల్లందు జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ కు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాదులోని తన కార్యాలయంలో బుధవారం అందజేశారు.

# దేశవ్యాప్త సమ్మెకు ఇల్లందు న్యాయవాదుల సంఘీభావం



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో కార్మిక వ్యతిరేక విధానాలపై కేంద్ర వైఖరిని ఖండిస్తూ ఇల్లందు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేసి సంఘీభావం తెలిపారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న కార్మిక చట్టాలను విభజన చేసి కార్మికుల హక్కులను హరించడమే అని కోడులుగా విభజించిన కార్మిక చట్టాలను వెంటనే రద్దుచేసి యధాస్థితికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ముందు చూపులేని చర్యలు చేపట్టినట్టయితే రైతు, కార్మిక సంఘాలన్నీ కలుపుకుపోయి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైతంగానికి, కార్మిక సంఘాలకు ఎల్లప్పుడూ తమ బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అధ్యక్షులు కే. ఉమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు, పీ. కరుణాకర్ పి. గోపీనాథ్, దంతాల ఆనంద్, కొండ నారాయణ, మామిడి సత్య ప్రకాష్ ,బి. రవికుమార్ నాయక్ టీ. మహేశ్వరరావు, పి.అనిల్ కుమార్, ఎస్.బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### కార్మిక సంఘాలు నిరసన



**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, ప్రజా,వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు అశ్వారావుపేట మండల కేంద్రంలో సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర నాయకులు సలీం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల ఉద్యోగుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేస్తోందని, ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల కార్మికులను ఇబ్బంది పెడుతూ కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం దాసోహం చేస్తోందని విమర్శించారు. ఇంకా వారు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లును విద్యుత్ ఉద్యోగులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం మరింత కష్టతరమవుతుందని ఇప్పటికే ఈ విధానాలు అమలు జరిగా రాష్ట్రాలలో కార్మిక సంఘాలను ఏకపక్షంగా రద్దు చేయటం కార్మిక నాయకులను నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి వేధిస్తుందని తెలిపారు. రాజ్యాంగ విలువలకు తూట్లు పడుతూ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను పాత్ర వేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. దేశ ప్రజల భవిష్యత్తుని కార్పోరేట్లకు తాకాటి పెట్టె ఫాసిస్ట్ పాలనుకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, వాటి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రేగాకు మాతృ వియోగం

### నివాళులర్పించిన కాంపెల్లి



**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లి రేగా నరసమ్మ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ కో – ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేగా స్వగ్రామం సమత్ బట్టుపల్లి గ్రామం, కరకగూడెం లో గల వారి నివాసానికి వెళ్లి నరసమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పిం చారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, కొట్టె రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, కూరెల్లి మురళీ మోహన్ తదితరులు ఉన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్వీ వేణుగోపాలచారి



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారమే ప్రధాన లక్ష్యమని సీజీఆర్ఎఫ్ (టీజీఎన్పీడీసీఎల్ వరంగల్) చైర్మన్ ఎన్వీ వేణు గోపాలచారి అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తామని, వినియోగదారులకు ఎలాంటి సమస్య ఉన్నా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో పలు సమస్యలపై రైతులు వినతులు అందజేశారు. దీనిపై సీజీఆర్ఎఫ్ స్పందించి అధికారులు సత్వర పరిష్కారించాలని ఆదేశించారు. భద్రాది కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని మాదారం పంచాయతీలోని వేముల కృష్ణమూర్తి ఎప్రిల్ 2024లో విద్యుత్ షాక్తో తన రెండు ఆవు, దూడ మృతి చెందాగ రూ 80 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ (టీజీఎన్పీడీసీఎల్ వరంగల్) మెంబర్ (టక్నికల్) కే రమేష్, మెంబర్ ఫైనాన్స్ యన్ దేవేందర్, ఇండిపెండెట్ మెంబర్ ఎం రామారావు, భద్రాద్రి కొత్తగూడెం విద్యుత్ శాఖ ఎస్ఈ జీ మహేందర్, డీఈ రంగాస్వామీ, ఏడీ హేమంచంద్ర, ఏఈ టేకులపల్లి హట్కర్ దేవా, బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య, ఏఈ లక్ష్మీదేవిపల్లి, రఘురామయ్య టేకులపల్లి, బొమ్మనపల్లి, లక్ష్మిదేవిపల్లి విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.


# గురుపౌర్ణమికి ముస్తాబైన జగదాంబ సెంటర్ సాయినాథుని ఆలయం

### భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదాలను స్వీకరించాలి

### ఆలయ కమిటీ చైర్మన్ అన్నవరపు మల్లికార్జునరావు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతి ఏటా ఎంతో అంగరంగ వైభవంగా జరిగే సాయినాథుని గురు పౌర్ణమి వేడుకలు నేడుఇల్లందు పట్టణంలోని లలిత్ కళ మందిర్ రోడ్డులో జరగనున్నాయి. శ్రీ సాయిబాబా ఆలయంలో ఆషాడ మాస పౌర్ణమి (గురుపౌర్ణమి)ని పురస్కరించుకొని జరిగే విశేష అభిషేక, అర్చనలు, రథం ఊరేగింపులకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై హారతి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి శ్రీ సాయినాధుని కృపా, కటాక్షాలకు పాత్రులు కావాలని శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు అన్నవరపు మల్లికార్జున రావు కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురుపౌర్ణమి కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటలకు కాకడ హారతి, 7 గంటలకు పంచామృతాభిషేకం,. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, 1గంటకు మహా అన్నదానం, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, 6:30 గంటలకు రథం ఊరేగింపు, రాత్రి 9:30 గంటలకు శేజ్ హారతి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.



# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన




**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** పాల్వంచలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, ఏ ఐ యూ కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్, టియూసిఐ జిల్లా, ఏరియా కమిటీ నాయకులు, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్,నీలం భాస్కర్,శ్రీహరి,శివ తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు మాతృమూర్తి మృతి

**సంతాపం తెలిపిన కాపుకృష్ణ దంపతులు**



**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్) –** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి రేగా లక్ష్మీ నరసమ్మ(90) బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరకగూడెం మండలం కుర్నపల్లి గ్రామానికి వెళ్లి రేగా లక్ష్మీ నరసమ్మ పార్థివదేహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, షణ్ముక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విజయవంతం..

**సమరశీల పోరాటాలే శరణ్యం..**





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఇచ్చిన సమ్మె మండలంలో విజయవంతం అయిందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఐఎన్టియుసి నాయకులు ముసుకు సుధాకర్, సిపిఐ మండల కార్యదర్శి గుగులోతు రామచందర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఐతా శ్రీరాములు, సిఐటియు నాయకులు వజ్జా సురేష్, ఐఎఫ్టియు నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావులు అన్నారు. సమ్మె సందర్భంగా టేకులపల్లి లో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బోడు రోడ్డు సెంటర్ వరకు జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు కోడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగం తమ రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించి చట్టాలను వెనక్కి కొట్ట గలిగారని అదే స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెనక్కి కొట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక వర్గం సంగటితం కావలసిన అవశ్యకతను గుర్తు చేశారు. దేశవ్యాప్త సమ్మెలో సుమారు 25 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొన్నారని అన్నారు. టేకులపల్లి మండలంలో ఓబి, అంగన్వాడి,ఆశ, హమాలి భవన నిర్మాణం, గ్రామపంచాయతీ తదితర అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్ష, గుగులోతు రామచంద్, ఐఎఫ్టియు గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు, ఈసం మహేష్, ఏఐటీయూసీ నాయకులు అయితా శ్రీరాములు, రాయల ఇందిరా, గుగులోతు శ్రీను, ఏజ్జు భాస్కర్, సిఐటియు నాయకులు కడుదుల వీరన్న, శకుంతల, సిపిఎం నాయకులు ఈసం నరసింహారావు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి

**మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** పవిత్ర హజ్ యాత్ర కు 2026 లో వెళ్లే ముస్లింలు తమ వివరాలను ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు తమ యొక్క పాస్పోర్ట్ ఫోటో, పాన్ కార్డు, ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్పోర్ట్, ఆధార్ కార్డ్, బ్యాంకు పాసుబుక్ తో వెబ్ సైట్ లో ఈనెల 31 తేదీ లోపు ఆన్ లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం 8520860785 నంబరుకు సంప్రదించాలన్నారు.

# మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన...

**మండలాల వారీగా ఆధార్ క్యాంపులు**

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించు మెగా ఆధార్ క్యాంపును అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ బుధవారం ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంపు కు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యులు ఆధార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆధార్ నవీకరణ మరియు సవరణకు వస్తున్నందువలన ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులుప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 23 మండలాల్లో వేర్వేరు తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 10,11 తేదీలలో కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జులూరు పాడు, చంద్రుగొండ మండలాలకు కలెక్టర్ కార్యాలయంలోని నవభారత్ హాలులో ఆధార్ సేవలు అందించనున్నారు. అదేవిధంగా ఈనెల14,15,16 తేదీలలో భద్రాచలం, బుర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో,యెల్లందు, టెకులపల్లి, అల్లాపల్లి, గుండాల మండలాలకు యెల్లందు మున్సిపల్ కార్యాలయంలో క్యాంపులు జరుగుతాయి. ఈనెల 15,16,17 తేదీలలో దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయంలో దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మరియు ఆస్వారాపేట మండలాలకు,మణుగూరు ఎంపీడీఓ కార్యాలయంలో మణుగూరు, ఆస్వాపురం, పినపాక,కరకగూడెం మండలాలకు క్యాంపులు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో అవసరానికి తగిన విధంగా ఆధార్ కిట్లు అందుబాటులో ఉంచి వేగవంతంగా సేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రజలు ఆధార్ సమస్యలను పరిష్కరించుకునే వరకు నిరంతరంగా ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ యుఐడిఐ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ సోభన్, జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ, జిల్లా మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి





**సకాలంలో పట్టణ శాఖల మహాసభలు పూర్తి చేయండి**

**స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**కూనంనేని కృషితో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం పట్టణ సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం**

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 21న జరగనున్న కొత్తగూడెం పట్టణ మహాసభ అదేవిధంగా 26, 27తేదీల్లో అశ్వారావుపేటలో జరిగే జిల్లా మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన కొత్తగూడెం పట్టణ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు 15 మండలాల మహాసభలు పూర్తి చేశామని, యువజన సమాఖ్య, విద్యార్థి సమాఖ్య జిల్లా మహాసభలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ నెల 21లో కొత్తగూడెం పట్టణంలోని వార్డు, బస్తి శాఖల మహాసభలు పూర్తి చేసి పట్టణ మహాసభకు సిద్ధం కావాలన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా పార్టీ శ్రేణులు ఎన్నికల్లో తలబడేందుకు సిద్ధంగా వుండాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని కృషితో కొత్తగూడెం పట్టణంతోపాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా పార్టీకి మరింత బలం పెరిగేలా చొరవతీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వేంగా వెంకట్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, వివిధ వార్డులు, పార్టీ శాఖల కార్యదర్శులు, బాధ్యులు పాల్గొన్నారు.

# సమ్మె విజయవంతం




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఇచ్చిన సమ్మె బుధవారం గుండాల మండలంలో విజయవంతం అయిందని ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఈసం వెంకటమ్మ, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తిసత్యం తెలిపారు. సమ్మె సందర్భంగా గుండాల గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బొడ్రాయి సెంటర్ వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్నఅధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు కోడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకంగా రైతాంగం ఐక్యంగా ఉద్యమించి చట్టాలను వెనక్కి తిప్పి కొట్ట గలిగారని అదే స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెనక్కి కొట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక వర్గం సంఘటితం కావలసిన అవశ్యకతను గుర్తు చేశారు. ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో సుమారు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొన్నారని అన్నారు. గుండాల మండలంలో అంగన్వాడి,ఆశ, హమాలి, భవన నిర్మాణ, గ్రామపంచాయతీ, మోటార్ వర్కర్స్ తదితర అసంఘటిత, సంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గడ్డం నగేష్, వానపాకుల లాలయ్య, చింత నరసయ్య, బానోత్ చంద్యా, తాటి కృష్ణ, మెంతిని నాగేష్, ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం లాలయ్య కొమరం సీతారాములు, బానోతు లాలు, పాయం ఎల్లన్నటి యు సి ఐ నాయకులు కొమరం శాంతయ్య, కోడూరి జగన్, మొక్కనరి, సిఐటియు నాయకులు పాయం సారమ్మ, వట్టంపులమ్మ వాగబోయిన కౌసల్య, ఎస్.కె నజీమా పాల్గొన్నారు.

# సింగరేణి మండల కేంద్రంలో కార్మికుల ర్యాలీ.. కేఎన్ఆర్

## –సార్వత్రిక సమ్మె విజయవంతం




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 9)మండల కేంద్రంలో కార్మికులు రోడ్లపై కదం నొక్కారు.కార్మిక చట్టాల రద్దు, పని గంటల పెంపుపై కార్మికులు కన్నెర చేశారు.బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కారేపల్లిలో వివిధ రంగాల కార్మికులు ఐక్యంగా ర్యాలీ నిర్వహించారు. సమ్మెతో మండలంలో విజయవంతమైంది. బ్యాంకులు మూతపడ్డాయి. హామాలీ, ఆటో యూనియన్ సమ్మెలో పాల్గనటంతో వ్యాపార సంస్థలలో లావాదేవీలు నిలిచిపోయాయి. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుండి తహసీల్ధార్ కార్యాయలం వరకు కార్మికులు ప్రదర్శన చేసి మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత, భరోసా కల్పించటంలో విఫలమైందన్నారు. కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబమ్మగా మారిందన్నారు. కార్పొరేట్ అధిపతుల లాభాలకోసం ప్రధాని మోడీ వెంపర్లు ఆడుతున్నాడు తప్ప దేశ ప్రజల ప్రయోజనాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రభుత్వానికి కనువిప్పుకావాలన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు కే.నరేంద్ర, కోలోత్ రవి, శనగ రాంబాబు, చిత్తులూరి వీరయ్య, ఎస్‌కె. హుస్సెన్, ఎస్.నాగేశ్వరరావు, ఎస్.నాగమణి, జంగ కళ్యాణి, బోళ్ల కొమరయ్య, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, రైతు సంఘం నాయకులు వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, సొసైటీ డ్కెరక్టర్ కొత్తూరి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ ల్కెన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజా, దారావత్ సక్రు,న్యూడెమోక్రసీ నాయకులు వై.జానకీ, భూక్యా శివ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, వెంకట్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు మద్దతు తెలిపిన సింగరేణి కార్మిక సంఘాలు

## – కృతజ్ఞతలు తెలిపిన జేఏసీ నాయకులు.







**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణి సత్తుపల్లి స్థానిక పట్టణంలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సింగరేణి ఉద్యోగులందరూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా స్వచ్ఛందంగా సింగరేణిలో ఉద్యోగులు సమ్మెలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెకు మద్దతు పలికిన సింగరేణి కార్మిక వర్గం. తెలంగాణ రాష్ట్రానికే కొంగు బంగారంగా ఉండే సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రత్యక్షంగా మరియు పరీక్షంగా సుమారు 60 నుండి 75 వేల మంది ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు తెలిపిన సందర్భం. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చడం , తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థ కాకుండా కార్పొరేట్ శక్తులకు వేలం ద్వారా అప్పగించే ప్రక్రియకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా కార్మిక వర్గం అంతా ఐక్యతతో జాతీయ సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలిపిన సందర్భం. భవిష్యత్తులో 135 సంవత్సరాల చరిత్ర కలిగి సుమారు 70 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ లాభాల బాటలో ఉన్న తల్లి లాంటి సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడానికి కార్మిక సంఘం నాయకులు , కార్మిక వర్గం దేనికైనా సిద్ధమని సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వాని కి కార్మికుల ఐక్యతను చాటిచెప్పిన కా ర్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపిన సింగరేణి కార్మిక సంఘం నాయ కులు. ఈ కార్యక్రమంలో సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాలు ఐ ఎన్ టి యు సి , ఏ ఐ టి యు సి, సి ఐ టి యు, హెచ్ ఎం ఎస్ , టి బి జి కే ఎస్ , ఐ ఎఫ్ టి యు సంఘాల ముఖ్య నాయకులు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---

# 46 డివిజన్లో సీసీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు సుమారు 11 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు మురికి కాలువ పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల మురికి కాలువల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో వర్యులు తుమ్మల రాజీ పడరని తెలియజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో మరియు అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడు తూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల మేయర్కమిషనర్ మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఈఈ కృష్ణలాల్ , డీఈ శ్రీనివాస్, ఏఈ వరుణ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు , కాటం యాదయ్య, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, మంగ యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, తుపాకుల మధు, మరాటి బీరేష్ , దోమల నాగేశ్వరావు, సెల్వం జ్ఞానేశ్వర్, భైరోజు సంతోష్, చేతి శ్రీనివాస్, నరసింహారావు, కొక్కిరేణి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గంగయ్య, మీర్జా అజీజులా బెగ్, మొయిన్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# సింగరేణి మండల తహసీల్ధార్ అనంతుల రమేష్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 9)సింగరేణి మండల తహసీల్ధార్ గా అనంతుల రమేష్ నియమితులైనారు.కల్లూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో డీఏవో పని చేస్తున్న రమేష్ సింగరేణి మండలానికి తహసీల్ధార్ గా బదిలీ పై వచ్చారు. బుధవారం సింగరేణి రెవిన్యూ కార్యాలయంలో తహసీల్ధార్ గా బాధ్యతలు చ్ఛెపట్టారు. సింగరేణి తహసీల్ధార్ గా పని చేసిన ఎస్.సంపత్ కుమార్ బదిలీపై మహబుబాబాద్ వెళ్ళారు. ఆయన స్ధానంలో అనంతుల రమేష్ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా తహసీల్ధార్ రమేష్ మాట్లాడుతూ..ప్రజా సమస్యలను సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

## – మధిర మున్సిపాలిటీలో అవుట్సోర్సింగ్ బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న తాంద్ర అనిల్ గా గుర్తింపు





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ సిబ్బందిగా పనిచేస్తున్న తాంద్ర అనిల్ (45) బుధవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన ఆత్మహత్యకు ముందు రైల్వే స్టేషన్ సమీపంలో కూర్చుని సుదీర్ఘ ఆలోచనతో ఫోన్ సంభాషణ చేసినట్లు చూసినవారు వెల్లడించడం గమనార్హం. అయితే సాధారణంగా ప్రయాణించేందుకు రైల్వే స్టేషన్ కు వచ్చాడు అనుకున్నామని ఇలా ఆత్మహత్య చేసుకుంటాడు అనుకోలేదని స్థానికులు తెలిపారు. ఈ ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే పోలీస్ సిబ్బంది తెలిపారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఆటోల బంద్ విజయవంతం




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఖమ్మం నగరంలోని పాతబస్టాండ్ ,కొత్త బస్టాండ్, ఇందిరానగర్,ఎన్ టి ఆర్ సర్కిల్, మయూరి సెంటర్, కాల్వోడ్డు కూడలిలలో ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్ పాటించి నిరసన ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించినటువంటి కార్మిక చట్టాలు సవరించి నాలుగు కోడ్ లు గా మార్చి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల విధానాలను అనుసరిస్తుందని రవాణా రంగ కార్మికులను రోడ్డున పడవేసే అనే క్రూరమైన చట్టాల చేసిందని అన్నారు తక్షణమే అటువంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు , రవాణరంగ కార్మికులకు సామాజిక భద్రతా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ ఉపాధ్యక్షులు లోటస్ బాబా,జిల్లా కార్యదర్శి దేవా నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, రమేష్, నాగేంద్ర బాబు కార్యదర్శి భీంరావు , నవీన్ ,ఉపేందర్ ,కాలేష్ తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సమ్మె విజయవంతం

## - సమ్మెలో పాల్గొన్న అఖిలపక్ష నేతలు.





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

కార్మిక హక్కులు కాలరాస్తూ, భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని తలపెట్టిన సమ్మె విజయవంతం అయిందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చాలమాల విఠల్ రావు అన్నారు. పెనుబల్లి మండల కేంద్రంలో విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు, బ్యాంకులు మూసే శారని సమ్మెకు పూర్తిస్థాయిలో సహకారం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అయన అన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిపిఎం, సిపిఐ, ఎమ్మెల్ మాస్ లైన్, టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్,ఎమ్మార్పీఎస్, పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించి సంఘీభావం ప్రకటించారు. ఉదయం 6 గంటల నుండి సిఐటియు కార్మిక సంఘాల ప్రతినిధులు సమ్మె విజయవంతం కావడంలో భాగస్వాములు అన్నారు. ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అమాలి కార్మికులు, గ్రామపంచాయతీ వర్కర్స్, షాపు గుమస్తాలు, రిక్షా కార్మికులు, రైస్ మిల్ హమాలీ కార్మికులు, మోటర్ మెకానిక్ వర్కర్స్, రైస్ మిల్ లో పనిచేసే హమాలీ కార్మికులు, హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్, వివిధ వర్గాలకు చెందిన కార్మిక వర్గం మొత్తం సమ్మెలో పాల్గొని వి ఎం బంజర్ రింగ్ సెంటర్ నందు ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో . ఈ సభలో విఠల్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 26 వేల రూపాయల కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్ కు వేతనాల తక్షణమే రిలీజ్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ ఉన్న వేతనాలను విడుదల చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేత్తనాల తక్షణమే ఇవ్వాలని, అంగన్వాడి,ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, భావన నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలన చేయాలనికోరారు. షాపుల్లో పనిచేసే గుమ్మస్తాలకు వేతనాలు పెంచాలని, లేబర్ కోళ్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు, ఈ సభలో టిఆర్ఎస్ నాయకులు వంగా గిరిజాపతి రావు, మందడపు అశోక్, వేముల. నరసింహారావు, మల్లెల శ్రీనివాసరావు, పాల్గొని మాట్లాడుతూ సమ్మె విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సిపిఐ పోదిలి భాస్కర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజర్ మాట్లాడుతూ, కార్మిక వర్గాన్ని దెబ్బతీసే కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక వర్గానికి అండగా నిలబడతామని అన్నారు. ఎస్. డి.బాబు, పంతంగి వెంకటేశ్వరరావు, కోమటి కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాస్, సిపిఎం నాయకులు చెమట విశ్వనాథం, తడికమళ్ళ చిరంజీవి, సత్యం, సిఐటియు నాయకులు తాంద్ర రాజేశ్వరరావు, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ, చిలక రామచంద్రుడు, హెల్త్ సూపర్వైజర్స్ యూనియన్ నాయకులు బి. నాగేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మ, రాజ్ కుమారి, కే.సుజాత, ఎం.కృష్ణకుమారి , ఆశా వర్కర్స్ యూనియన్ శాంతా, శ్రీదేవి, నాగమణి, వెంకటరమణ, తిరుపతమ్మ, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ నాయకులు నీలమ్మ, రాధా ,హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, అన్నపురెడ్డి లక్ష్మయ్య, జి.వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొప్పుల గోవిందరావు, బుడ్డియ్య, చందు, దొంతు , మాధవ, వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు మరీదు చంద్రశేఖర్, పుల్లారావు, వత్సవాయి శ్రీనివాసరావు, వేముల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి చెందిన దాసరి సంధ్య ఎంఏలో గోల్డ్ మెడల్

## -తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తాను

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి జూలై9) మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన దాసరి సంధ్య కాకతీయ యూనివర్సిటీలో గోల్డ్మెడల్ సాధించింది.మంగళవారం జరిగిన కాకతీయ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదిగా అవార్డును అందుకుంది. కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని ఖమ్మం ఉమెన్స్ కళాశాలలో ఎంఏ ఎకనామిక్స్ చదువుతున్న సంధ్య ప్రతిభ చూపి గోల్డ్మెడల్ సాధించింది. తల్లిదండ్రులది పేద వ్యవసాయ కుటుంబం తండ్రి దాసరి మల్లయ్య మంగమ్మ లకు ముగ్గురు పిల్లలు పెద్దకుమార్తె దాసరి అనూష ఎంబీఏ చేయగా రెండో కూతురు దాసరి సంధ్య ఎంఏ ఎకనామిక్స్ గోల్ట్మెడల్ సాధించింది. కుమారుడు దాసరి అరవింద్ బిటెక్ చదువుతున్నాడు తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ పిల్లలను ఉన్నతి చదువులు చదివిస్తుండటం వారు కూడా తల్లిదండ్రుల ఆశలను వమ్ముచేయకుండా ప్రతిభ చూపుతుండటం అభినందనీయం. సంధ్య చదువు ఉసిరికాయలపల్లి, ఇల్లందు ప్రాంతంలో సాగింది. తన తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చటమే తన లక్ష్యమని సంధ్య తెల్పింది. దాసరి మల్లయ్య సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల కార్యదర్శిగా పని చేస్తున్నారు. గోల్డ్మెడల్ సాధించిన సంధ్యను గ్రామస్తులతో పాటు సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే,నరేంద్ర వజ్జా రామారావు,తలారి దేవప్రకాశ్,పండగ కొండయ్యలు అభినందించారు.

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు

## - వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య.

## - ఎరువు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఈ వర్ష కాలం లో రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఎక్కువ కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి డీ . పుల్లయ్య తెలిపారు. బుధవారం సత్తుపల్లి పట్టణం మరియు రామా నగరం లో ఉన్న పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించరాదని, ఒక ఎరువు కొంటే మరొకటి కొనమని రైతుల ను వత్తిడి చేయ వద్దని, రైతులు అడిగిన ఎరువులు మాత్రమే ఇవ్వాలని డీలర్లు ను ఆదేశించారు, అలా కాదని చేస్తే కఠిన చర్యలు తప్పవు అని ఎరువుల దుకాణాలు గోదాం ల ను తనిఖీ చేసి నిల్వల వాటి వ్యత్యాసం, ఇన్వాయిస్ లు, ఫామ్ లు, తనిఖీ చేశారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి అందజేస్తున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 9 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన ఇటుకిల కృష్ణారావుకు ఇటీవల జరిగిన శస్త్ర చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు మంగళవారం తాళ్లూరు గ్రామానికి వెళ్లి వారి నివాస గృహంలో అట్టి చెక్కును బాధితులు కృష్ణారావుకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్ట



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జాతీయ ఆహార భద్రత పథకం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి, వేంసూరు మరియు పెనుబల్లి మండలాలకు మంజూరైన 32 పాకెట్స్ వి బి ఎన్ 8 రకము మినుము , ఎల్ ఆర్ జి 52 రకం నకు సంబంధించిన 16 పాకెట్స్ కంది విత్తనాలను 100 శాతం రాయితీ పై సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు రైతులకు తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమ కొరకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని , కేవలం వరి సాగు కాకుండా అపరాలు , ఆయిల్ ఫామ్ లాంటి పంటలు సాగు చేసి వ్యవసాయం లో లాభాలు పొందాలని సూచించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఏ ఓ లు,లు వై. శ్రీనివాసరావు, పి రామ్మోహన్ , ప్రసాద్ రాజు, ఏఈఓ లు నరేష్, సాయి వాసంతి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గ్రామాన్నికి ఎక్కువ ఓట్లు ఉండటంలో ఎంపిటిసి స్థానాలు పెంచాలి..

## -ఒక స్థానం ఉండగా ఒకటి రెండు స్థానాలుగా పెంచాలి..

## గాంధీ, మాజీ ఎంపీటీసీ రామ్ చందర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 9) సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామం పెద్దగా ఉండటంతో ఎంపీటీసీ స్థానాన్ని విభజించుట కొరకు దరఖాస్తు చేసుకున్న గ్రామ ప్రజలు మండల పరిధిలోని భాగ్యనగర్ తండా ఎంపీటీసీ స్థానం పరిధి ఎక్కువగా ఉన్నందున ఓట్లు సుమారు 7000 పైచిలుకు ఉన్నందున, ఎంపిటి సి స్తానని 1,2, స్తానాలుగా విభజించాలని కోరుతూ గ్రామ ప్రజలు ఎంఎ డీవో సింగరేణి గారికి దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామచందర్, వాంకుడోత్ గాంధీ, రాంబాబు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

**– కార్మిక సంఘాల సమ్మె ప్రశాంతం.**

**– భారీగా ర్యాలీ నిర్వహించిన కార్మిక సంఘాలు.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గంటా శ్రీనివాసరావు ,సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు రామారావు డిమాండ్ చేశారు. జులై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను నిర్వహించాలని కార్మిక సంఘాలు, అసోసియేషన్లు ఫెడరేషన్లు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, ఎస్కేయం పిలుపులో భాగంగా బుధవారం సత్తుపల్లి పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి కార్మిక ప్రదర్శన, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభకు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి ఏ శరత్, ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, సిఐటియు నాయకులు సర్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ, పూర్తిస్థాయిలో లేబర్ కోట్లు అమల్లోకి రాకముందే జమ్మూ కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందని విమర్శించారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోట్లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నదని వారు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని పది గంటల పనిదినంగా మార్చిందని రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించుతుందని, దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కోడ్ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేశారని కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు పరిశీలిస్తున్నారని కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక సంఘాల హక్కులను అరిస్తున్నారని కార్మిక చట్టాలను సరళ తరం చేయటం కార్మిక సంఘాలు లేని భారతదేశంలో పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వ యొక్క ప్రధాన ఉద్దేశం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సమరసిల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లను ముందుకు తెచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్ధం చేసిందని రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముక్కు తెచ్చిందని ఈ లేబర్ కోట్లు ట్రేడ్ విన్యాలను ఉద్యోగుల కార్మికుల సంఘటన శక్తిని బలహీన పరుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే కార్మిక శాఖకు ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని వారు అన్నారు ఆయుశ్రామిక సంబంధాల కోడ్ అమలు అయితే 300 మంది లోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండా ఎతెచ్చుగా కార్మికుల తొలగించవచ్చని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే స్కీం వర్కర్స్ అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం, లేబర్ డిపార్టుమెంటు స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడు అనుమతించక పోవడం చాలా అన్యాయమని వారు అన్నారు. యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ బలహీన పరుస్తున్నారని వారి విమర్శించారు. ఈ కార్యక్రమంలోటీ యు సీ ఐ రాష్ట్ర నాయకులు సీ వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు, ఐక్య రైతు సంఘం మండల నాయకులు ప్రసాద్, హనుమంతరావు, ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకురాలు అలివేలు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ )వెంకటేష్, రవి, రమేష్,బాజీ, వెంకటేష్, ఐద్వా నాయకురాలు ఝాన్సీ, సిపిఎం జిల్లా నాయకులు జాజిరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అప్పారావు, సిపిఐ మండల కార్యదర్శి యోబు, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో కొనసాగిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె

**–కాంగ్రెస్, తెదేపా,సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ పార్టీల సంపూర్ణ మద్దతు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం మండలంలో కార్మిక సంఘాలు నిర్వహించిన సమ్మె సంపూర్ణంగా కొనసాగింది. బుధవారం కార్మిక సంఘాలు నిర్వహించిన సమ్మెకు కాంగ్రెస్ తెదేపా సిపిఎం, సిపిఐ సిపిఎంఎల్ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపి పెద్ద ఎత్తున బోనకల్ చేరుకొని బంద్ లో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాలను మూసివేశారు. ఖమ్మం నుండి విజయవాడకు వెళ్లే బస్సును ఆపి అఖిలపక్ష పార్టీలు, వివిధ కార్మిక సంఘాలు బోనకల్ లోని బస్టాండ్ సెంటర్ వద్ద ప్రధాన కూడలి ప్రాంతంలో రాస్తారోకో నిర్వహించి బోనకల్ బస్టాండ్ సెంటర్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు నిరసనగా భారీ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నాలుగు లేబర్ కోడలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలను రద్దు చేసే వరకు తమ పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, ఆ పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల సిపిఐ కార్యదర్శి యంగల ఆనందరావు, బిఆర్ఎస్ మండల కార్మిక సంఘం అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు,తెదేపా మండల నాయకులు నందమూరి సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ముత్తారపు గిరి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీను, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా, ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత, బోనకల్ ఖమ్మం ఆటో యూనియన్ అధ్యక్షులు బోయినపల్లి పున్నయ్య, అఖిలపక్ష పార్టీల నాయకులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సంపద సృష్టించే కార్మికులకే కలం కార్మికుల మద్దతు**

సంపద సృష్టించే శ్రామికులకే కలం కార్మిక మద్దతు ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అన్నారు. బోనకల్లు లో కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అట్టి ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాల వల్ల జర్నలిస్టులకు కూడా ప్రమాదకరమన్నారు. కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో ఆ సంఘం జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, ప్రధాన పత్రిక పాత్రికేయులు రేగళ్ల శ్రీనివాస్, భూక్య శీను, అఖిల పక్ష పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

**ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గోవిందాపురం ఎల్ గ్రామంలో ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో 20 ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఏడునూతల లక్ష్మణరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు నల్లమోతు వాణి, కొమ్ము కమలమ్మ, నాయకులు కళ్యాణపు బుచ్చయ్య, కారంగుల చంద్రయ్య, కాటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలై 11న జాబ్ మేళా నిర్వహణ ....

**–జిల్లా ఉపాధి అధికారిణి మాధవి,–రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని డిగ్రీ అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాలు కల్పించుటకు జూలై 11న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బుల్లెట్ బండిపై పదివేల కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్ర

**– పూర్తిచేసిన సత్తుపల్లి వాసి ప్రవీణ్ కుమార్ శాస్త్రి.**

**– అభినందించిన సృజన సేవా సంస్థ .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను బుల్లెట్ బండిపై చుట్టి రావాలన్నది ఆ యువకుని చిరకాల తపన. తన తపనను ఇటీవలే పూర్తి చేసుకున్నాడు సత్తుపల్లి నివాసి, యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ శాస్త్రి. ఆ సందర్భంగా ప్రవీణ్ ను మంగళవారం విశ్వశాంతి విద్యాలయంలో సృజన సాహితీ సమాఖ్య అభినందించింది. వివరాలలోకి వెళితే సత్తుపల్లి పట్టణం లో ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి చాలాకాలంగా బుల్లెట్ బండిపై భారతదేశంలో పర్యటించి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేయాలని తపనపడేవారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా ముందుగా సేకరించి, వనరులు సమకూర్చుకొని మిత్రులతో కలిసి వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. చివరి క్షణంలో మిత్రబృందం ఆగినా,తన బంధువు శరత్ కుమార్ వర్మతో కలసి భారతయాత్ర ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించారు. చెరొక బుల్లెట్ పై హైదరాబాద్ లో ప్రయాణం ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో పదివేల కిలోమీటర్ల దూరాన్ని ముప్పై రోజులలో పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరుకున్నారు. ఈ కాల వ్యవధిలో దక్షిణ,ఉత్తర భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా ,హరిద్వార్,ఉత్తరప్రదేశ్, బీహార్,జారండ్, ఒరిస్సా ల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం మీదుగా తెలంగాణ లోకి తిరిగి ప్రవేశించినట్లు ఉప్పల ప్రవీణ్ తెలిపారు.తన ఆధ్యాత్మిక యాత్రలో చార్ ధామ్ తోపాటు ఉత్తర, దక్షిణ భారత దేశంలోని అన్నీ ముఖ్య క్షేత్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య మంగళవారం ప్రవీణ్ కుమార్ ను సత్కరించారు.కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, నాగేశ్వరరావు లతోపాటు నరసింహారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, వీరాస్వామి పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 10 జూలై 2025

# అఖిలపక్షం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**-కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసన తెలుపుతూ రోడ్డుపై ధర్నా**

**-ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక హక్కులను హరించి వేస్తున్నారు, -సమ్మె పాల్గొన్న వివిధ సంఘాల కార్మికులు**







**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**
కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా జూలారుపాడు మండల అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం కార్మిక,కర్షక సంఘాల నాయకులు,కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రధాన రహదారి పై భారీ ర్యాలీ ద్వారా నిరసన తెలిపారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వామపక్ష,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను హరించివేయాలని చూస్తున్నారని తెలిపారు. కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడే సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లుగా మార్చి పెత్తందారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను గమనించిన దేశ ప్రజలు బిజెపి కి పూర్తిస్థాయిలో మెజారిటీ ఇవ్వలేదని, మరొ రెండు పార్టీలపై ఆధార పడి అధికారం లోకి రావాల్సిన దుస్థితికి తెచ్చారని పేర్కొన్నారు. నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తే మరోమారు దేశ ప్రజలు బిజెపిని, ప్రధాని నరేంద్ర మోడీ కి ఘోర పరాభావం తప్పదని వామపక్ష నాయకులు హెచ్చరించారు. కార్మిక సంఘాల నాయకులు చేపట్టిన ధర్నాతొ ట్రాఫిక్ భారీ స్థాయిలో నిలిచిపో యింది. ఈ కార్యక్రమంలొ వామపక్ష ప్రజా సంఘాల నాయకులు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్,సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నాగులు మీరా,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి భానోత్ ధర్మ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, ప్రజాసంఘాల నాయకులు గడిదేశి కనకరత్నం, వల్లమల చందర్ రావు, భాను, బోడ అభిమిత్ర, ధర్మ, రాము, సీతయ్య,పద్దం సుగుణ, ఉడల వెంకటేశ్వర్లు, రమేష్, రాధాకృష్ణ,యాసా రోశయ్య, పూణెం ఝా న్సీ, లలిత, సీతామాలక్ష్మివిజయ, గ్రామ పంచాయితీ కార్మికులు, అంగన్వాడి, ఆశ వర్కర్స్,మిడ్ డే మీల్స్ తదితర విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం...

**-సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతం అయిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల నరసింహా రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్మిక సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. 43వ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చినదన్నారు. పోరాడి సాధించుకుని 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం తీసుకురావడం సరికాదన్నారు. దేశంలో కనీస వేతన చట్టం అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని తీసుకువచ్చిన చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాల తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకట రత్నం రైతు సంఘం మండల కమిటీ సభ్యులు పోతురాజు ఆదినారాయణ సిఐటియు మండల కమిటీ సభ్యురాలు విజ యలక్ష్మి, మధ్యాహ్న భోజన మండల కమిటీ కన్వీనర్ అనసూయ, ఆశా వర్కర్లు, తాపీ యూనియన్, ఆటో యూనియన్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద వైశ్యులను ఎల్లవేళలా ఆదుకుంటాం

**-వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో**

**-పలు సామాజిక సేవా కార్యక్రమాలు**



**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**
వైరా మండలం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కోటేశ్వరి ప్రథమ కుమారుడు కొణతాలపల్లి వెంకట దినేష్ పుట్టినరోజు సందర్భంగా కొంకిమళ్ళభాస్కరరావు పుట్టిన రోజు సందర్భంగా వారి కొంకి మల్ల సైదేశ్వరి సహకారంతో మరియు ఎదాతల సహకారంతో బుస్సారాంబాబు కుటుంబానికి 24000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు స్కూల్విద్యార్థినీ విద్యార్థులకు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కుమారుడుదినేష్పుట్టిన రోజు సందర్భంగాయూనిఫామ్స్ అందజేశారు నరహరి తేజస్విని కుటుంబా నికి కుట్టు మిషను అందజేశారుఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వ రరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేద వైశ్యులను ఆదుకుంటామని వారి కుటుంబ అవసరాల కోసం దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా ప్రతి వైశ్య సభ్యుడు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలందించాలని మన సంపాదించిన దాంట్లో కొంతైనా సేవాకార్యక్రమాలకుకేటాయించాలని సూచించారు ఒకరికొకరు సహాయపడినప్పుడే మానవసార్ధకత లభిస్తుందని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొప్పురావూరి వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీహరి హరసుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు గజ్జల కృష్ణమూర్తి, కొదుమూరి రవి, రంగా సింహాద్రి, పెనుగొండ రామారావు, కాటేపల్లి రామకృష్ణ, రంగా జనార్ధన్, కొత్తూరి రమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి శివ, రాయల జగదీష్, గజ్జల నాగేశ్వరరావు, నాళ్ల గంగాధర్, గ్రంధి విశ్వేశ్వరరావు, భువనగిరి సతీష్ రాయల ప్రసాదరావు నగేష్ కొల్లా రాంబాబు శివశంకర్ కొప్పురావు శబరి నాథ్ కాజా సైదారావు తెల్లాకుల సందీప్ మిట్టపల్లి విజయ్ గజ్జల భాస్కర్ మిట్టపల్లి నరసింహారావు దోకుపర్తి మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-**
చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం సందెళ్లరామాపురం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాలు ప్రకారం...బూర్గంపాడు మండల పరిధిలోని సందెళ్లరామాపురం గ్రామానికి చెందిన కారం సందీప్ (16) పదవ తరగతి వరకు చదువుకున్నాడు. కుటుంబసభ్యులు ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. చదువుకో వడం ఇష్టం లేక గత నెల 26వ తేదీన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు యువకుడిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి వెంకమ్మ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాచలం ఈవో పై దాడిని ఖండిస్తున్నాం....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్య నిర్వహణ అధికారి పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సిబ్బంది పేర్కొన్నారు. బుధవారం వారు ఆలయ ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలోని అల్లూరి జిల్లా, పురుషోత్తపట్నం గ్రామంలో భద్రాచలం ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణ అడ్డుకొనేందుకు వెళ్లిన ఈవో రమాదేవి, అర్చకులు, సిబ్బందిపై స్థానికులు దాడి చేయడం ఎంతో బాధాకరమన్నారు. దేవాలయ భూములను పరిరక్షించడమే ఆలయ సిబ్బంది కర్తవ్యం అని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఉడతనేని రామారావు, నరసింహారావు, ప్రతాపురం ప్రసాదాచార్యులు, ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు ....

**- న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు**

**-ప్రతి కోర్సుకు 35 వేల ఫీజు, కాంబో కోర్సులపై డిస్కౌంట్**

**-12 వారాల పాటు నైపుణ్య శిక్షణ, ప్రతి బ్యాచ్ లో 40 సీట్లు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ఆఫ్ సినిమా అండ్ ఎంటర్టైన్మెంట్ (స్పేస్) సౌజన్యంతో 12 వారాల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, యాంకరింగ్ అండ్ ఈయంసిఈఈ., డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్మెంట్, మ్యూజిక్ ప్రొడక్షన్, ప్రొఫెషనల్ సింగింగ్, ప్రొడక్షన్ మేనేజ్మెంట్, అకౌస్టిక్ డిజైన్ వంటి కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.ప్రతి కోర్సుకు 35 వేల రూపాయల ఫీజు ఉంటుందని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఖమ్మం ఐటిఐలో ఈ కోర్సుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఆసక్తి గల వారు ఈ కోర్సు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్టిఫికెట్ జారీ చేస్తుందని, 35 వేల ఫీజు 3 విడతలలో చెల్లించవచ్చని, వీరికి అవసరమైతే న్యాక్ హాస్టల్ లో సబ్సిడీ తో వసతి కల్పించడం జరుగుతుందని, 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు o919059310315 నెంబర్ కు సంప్రదించగలరు.

# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దుచేయాలి

**-ఐ సి డి ఎస్ ఎస్ శాశ్వత డిపార్ట్మెంట్ గా అమలు చేయాలి**

**-సిహెచ్ సీతామహాలక్ష్మి ఏఐటియుసి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏ రోజు కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పలితాపురం కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమ్మె సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సిహెచ్ సీతామహాలక్ష్మి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ఆదానికి అంబానీకి కట్టబెడుతున్నదని ఉద్యోగ భద్రత లేకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నదని ఆరోపించారు ఇవాళ దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు కు 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షురాలు సిహెచ్ ఝాన్సీ రాణి మండల అధ్యక్షురాలు మీ ఆదిలక్ష్మి మండల కార్యదర్శి మాలోతు లక్ష్మి ప్రాజెక్టు అధ్యక్షురాలు వి సుజాత జిల్లా నాయకులు హెచ్ కమల కే లక్ష్మీ ఎం పద్మ తిమ్మారావుపేట కే లక్ష్మి ఎం పద్మ మీ జ్యోతి చంద్రకళ నగ్మా సుశీల జి ఝాన్సీ బి భూలీ ఎ. సూర్య కళ బసవమ్మ జానకి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హరీష్ బాబు జన్మదిన వేడుకలు

**కల్లూరు సూర్య న్యూస్ జూలై 9 :**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు తనయులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల ముఖ్య అనుచరులు అయినటువంటి తోటకూర రామకృష్ణ తనయ తోటకూర హరీష్ బాబు జన్మదిన వేడుకలను తన నివాస గృహమైనటువంటి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడుమ భాను చంచా కాల్చి భారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ మిఠాయి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూరల్‌లో సమ్మె విజయవంతం...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ 10 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో నిర్వహించిన సమ్మె విజయవంతమైంది.ఖమ్మం రూరల్ మండలంలోని పలు ప్రధాన రహదారుల్లో, సెంటర్ లల్లో కార్మిక సంఘాలు ఎక్కడికక్కడ రాస్తారోకోలు నిర్వహించి నిరసన తెలిపారు.మండలంలోని ఖమ్మం సూర్యాపేట ప్రధాన రహదారిపై తల్లంపాడు గ్రామం వద్ద,తెల్దారుపల్లి స్టేజ్,కోదాడ క్రాస్ రోడ్,వరంగల్ క్రాస్ రోడ్,వెంకటగిరి క్రాస్ రోడ్, ములకలపల్లి క్రాస్ రోడ్,పెద్ద తండా,కాచిరాజు గూడెం, వెంకటాయపాలెం,అరేంపుల,నాయుడుపేట గ్రామాల వద్ద కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఎం రైతు సంఘం జిల్లా నాయకులు బండి రమేష్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,పెరుమాళ్ళపల్లి మోహన్ రావు,మెడికొండ



నాగేశ్వరరావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,తోట పెద్ద వెంకటరెడ్డి,వల్లమూడి నాగేశ్వరరావు,నందిగామ పొన్నం వెంకట రమణ,పల్లె శ్రీనివాస్, యామిని ఉపేందర్,పాపిట్ల సత్యనారాయణ,పగిడిపల్లి వెంకట్రావు,భూక్య నాగేశ్వరరావు,వై.ప్రసాద్ రావు,పద్మ,సుమతీ, సావిత్రి,పొన్నం మురళీ,వట్టికోట నరేష్,రాజశేఖర్,జలగం వెంకట్రావు,అనిష్,కర్లపూడి వెంకటేశ్వర్లు,పి.నాగేశ్వరరావు,ఉదయ్,మధు,నాగయ్య పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె బుధవారం విజయవంతం అయింది . ఇందులో భాగంగా ఎస్బిఐ బ్యాంకు సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని బంద్ చేపించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. అలాగే ఏదులాపురం బైపాస్ చౌరస్తా నుండి ఖమ్మం వరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి , ఏలూరు భాస్కర్, వెన్నం భాస్కర్ , లక్ష్మణస్వామి, శ్రీను, ఉపేందర్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, యడ్లపల్లి శంకరయ్య ,చెరుకుపల్లి భాస్కర్ ,సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , వెంపటి సురేందర్, బట్టబాబు ,రాయల అప్పయ్య ,జంగాల ఉపేందర్ ,దేవా ,ఏఐవైఎఫ్ నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఘనపరపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని, మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువులేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో, జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు, నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని, వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారిని గౌరవించడమే మన సంస్కృతికి నిదర్శనమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ గురు పౌర్ణమి రోజున మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారి ఆశీర్వాదాలతోనే విజయ మార్గంలో ముందుకు సాగాలని నామ ఆకాంక్షించారు.

# గోగినేని సురేష్ మృతి విచారకరం

**-నివాళ్లు అర్పించిన కోటగిరి సుధాకర్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబు గోగినేని, యలమర్తి కుటుంబాలను బుధవారం పరామర్శించారు. వివిం బంజర్ గ్రామానికి చెందిన గోగినేని రంగారావు కుమారుడు, రామచంద్రరావు బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎలమర్తి శ్రీనివాసరావు అల్లుడు గోగినేని సురేష్ హైదరాబాద్లో మృతి చెందాడు. విచారం వ్యక్తం చేసిన కోటగిరి సుధాకర్ బాబు మృతుడు గోగినేని సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండపు అశోక్ కుమార్, బెజవాడ కోటి స్వామి పాల్గొన్నారు.



# ఖమ్మం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ రవీందర్ రావుకు సయ్యద్ సాదిక్ అలి శుభాకాంక్షలు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఖమ్మం జిల్లా రిజిస్ట్రర్ రవీందర్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు... శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా తదితరులు పాల్గొన్నారు...

సూర్య
www.suryaa.com
గురువారం 10 జూలై 2025

# కార్మికులనుబానిసలుగా మార్చుతున్న కేంద్ర ప్రభుత్వం

**-వైరా పట్టణంలో కదం తొక్కిన కార్మిక లోకం**
**-కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమాలు కొనసాగిస్తాం**
**-అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు**



**వైరా సూర్య మేజర్ న్యూస్:ు**

దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా సిఐటియూ, టియుసిఐ, ఐఎన్.టియుసి ఎఐటియుసి కార్మిక సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్టాండ్ నుండి ఖమ్మం రోడ్డు ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగం చేసి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు సాధించుకున్న హక్కులు, చట్టాలు, 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ కార్మికులకు ఎటువంటి స్వతంత్రత లేని నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను బానిసలుగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ కార్మిక రంగం కదం తొక్కిందని అన్నారు. ఒక సంవత్సర కాలం పాటు రైతు ఉద్యమం మరో స్వతంత్ర ఉద్యమంగా సాగిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల గిట్టుబాటు ధరలకు చట్టబద్ధ కల్పిస్తానని, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి మరలా అధికారంలోకి వచ్చిన మోడీ తను ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కార్మిక హక్కులు సాధించేంత వరకు రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, సిఐటియూ, బిఆర్ఎస్ వర్కర్స్ యూనియన్, ఐయన్.టియుసి, ఏఐటీయూసీ, రైతు కూలీ సంఘం, పిఓఎల్, తెలంగాణ రైతు సంఘం, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, ఆటో వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, మధ్యాహ్నం బొజనం వర్కర్స్ యూనియన్, రిక్షా వర్కర్స్ యూనియన్, టిడిపి పార్టీ నాయకులు ఆవుల అశోక్, యలదండి బాబు, సుంకర సుధాకర్, అనుమోలు రామారావు, మద్దెల రవి, వీరబాబు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, గారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, యామాల గోపాలరావు, ఖాసిం, కొల్లా లక్ష్మీనారాయణ, తోట నాగేశ్వరావు, మల్లేంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, బాణాలు వెంకట్రావమ్మ, తూము సుధాకర్, షేక్ నాగుల్ పాషా, బాజోజి రమణ,కొంగర సుధాకర్, కామినేని రవి, యనమద్ది రామకృష్ణ, చిత్తారు మురళి, ఎస్.కె. నాగుల్ మీరా, రేణుక, బత్తుల ప్రమీల, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాజీ ఎఐసిసి కార్యదర్శి, సి. డబ్ల్యూ.సి.శాశ్వత ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి పర్యటన

**-12 వరకూ జిల్లాలో మకాం**
**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
10 వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నుండి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియవి ంతులైన సందర్భంగా జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనలో భాగంగా సంస్థాగత ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన ఎజెండా గా సమావేశాలు ఉంటాయని తెలిపారు. 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం, 2 గంటలకు పార్టీ ముఖ్యలతో సమావేశం, 3 గంటల నుండి అందుబాటులో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు ప్రణాళికలను సిద్ధం చేసుకొని వంశీచంద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ బుధవారం అఖిలపక్ష ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ సార్వత్రిక సమ్మెలో సిపిఎం,సిపిఐ, న్యూ డెమోక్రసీ, ఐ ఎన్ టియు సి , ఏ ఐ టియు సి, అనుబంధ సంఘాల నాయకులు మండల పరిషత్ కార్యాలయం నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నినాదిస్తూ నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వాన్ని పలు సమస్యలపై నిలదీశారు. ప్రభుత్వ ప్రవేట్ సెక్టార్లు సంబంచిన అధికారులు ఈ సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం కు చేరుకున్నసిపిఐ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఎర్రబాబు సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, సిపిఐ ఎంఎల్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్ లను అమల్లోకి రాకముందే జిమ్ము కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసేందుకు బరితెగిస్తున్నానని ఆరోపించారు కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటీ మధ్యవర్తిత్వం విభాగంగా మార్చడం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వేర్యం చేయడం కార్మిక చట్టాలను సరళతరం చేయడం కార్మిక సంఘం లేని భారతదేశాన్ని పెట్టుబడిదారుల కార్పొరేట్ల శక్తులకు బహుమానం ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ కల్యాణ భోజనం లేబర్ డిపార్ట్మెంట్లో స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడు అనుమతించకపోవడం చాలా అన్యాయమని యజమానుల ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు ఒరిజినల్ కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నారని వాళ్లు ఆరోపించారు.అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రాము నకు పలు డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్ల కుటుంబరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, అన్నరపు వెంకటేశ్వర్లు,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గడల భాస్కర్,స్వర్ణ రమేష్, బోయినపల్లి శ్రీనివాసరావు, కంపసటి వెంకన్న,తోట సీతారాములు, బండారు పుల్లయ్య, బుర్రి గోపయ్య, కురెల్లి స్వరాజ్యం, మరియమ్మ, తదితరులు పాల్గొన్నరు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఇందిరా మహిళా శక్తి పథకం విజయవంతంగా ముందుకు సాగడం అభినందనీయమని వివో ఏ వేల్పుల సుశీల పేర్కొన్నారు మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం మండలంలోని అజ్మీర తండాలో లో వివో ఏ వేల్పుల సుశీల ఆధ్వర్యంలో మహిళ సమైక్య అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పథకాల ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా వ్యాపారం చేస్తున్న సీనియర్ మహిళా సంఘాల వికలాంగుల సభ్యురాలు ను శాలువాతో సన్మానించారు. అనంతరం వేల్పుల సుశీల మాట్లాడుతూ గ్రామ మహిళ సంఘాల సభ్యులు వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం వివిధ పథకాలను ప్రవేశ పెడుతుందని వివరించారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. గ్రామంలో ప్రతి మహిళ పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉండాలని కోరారు. 2024-25 ఆర్థిక ప్రగతి నివేదిక భవిష్యత్తు ప్రణాళికను వివరించారు వృద్ధులు బాలిక దివ్యాంగ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ కలాం అధ్యక్షురాలు బర్మావత్ జ్యోతి కార్యదర్శి అజ్మీర కవిత కోశాధికారి బర్మావత్ నీలిమ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబం బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.. ఆర్థిక సహాయం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 9) సింగరేణి గ్రామంలో, మండలంలో బాధిత కుటుంబా లను కాంగ్రెస్ నాయకులు బుధవారం పరామర్శించారు. బాజు మల్లాయిగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నున్న కాంతయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పరామర్శించి మనోధ్యైర్యం చెప్పారు.ఇటివల మృతి చెందిన మోకాళ్ళ లక్ష్మి సంస్మరణ కార్యక్రమానికి హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబానికి ఆర్థికసాయం చేశారు.సింగరేణి గ్రామంలో రాబోతు నర్సయ్య సంస్మరణకార్యక్రమాన్ని కుటుంబ సభ్యులను పరామర్శించారు.పేరేపల్లి లోమృతి చెందిన పళ్ళ రామలక్ష్మి దశదిన కార్యక్రమానికి హాజరై నాయకులు ఆమె చిత్రపాటినికి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్లు మాలోత్ కిషోర్,కుర్సం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, ఎండి యాకుబ్ అలీ, దేగల ఉపేందర్,తోగర శ్రీను,చంద్రగిరి నాగేశ్వరరావు,డీలర్ బాసు,సట్టు వీరభద్రం,సిలివేరి ఆదినారాయణ, రాబోతు నరసింహ,పాలిక తిరపయ్య పాల్గొన్నారు.

# రేగాకు మాతృవియోగం

**-మాజీ ఎంపీ నామ సంతాపం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. రేగా మాతృమూర్తి మృతి విషయం తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. రేగా కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రేగా కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సిపిఐ కార్యదర్శులు గాయామల గోపాల రావు మూటకొండలు ఏకగ్రీవ ఎన్నిక




వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరామండలకార్యదర్శి గాయామలగోపాలరావు నాలుగోసారి ఎన్నిక య్యారు సహాయ కార్యదర్శిగా మూట కొండలునిఎన్నుకున్నారు మంగళవారం వైరా పట్టణంలో సిపిఐ మండల కమిటీ 17వ మహాసభ పోటు ప్రసాద్ ప్రాంగణంలో జరిగింది ఈ సభకు 120 మంది పార్టీ ప్రతినిధులు హాజరు అయ్యారు 14 మంది మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంత్ రావు జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక కర్షక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాల ద్వారా కార్మికులకు హక్కుల చట్టం తీసుకొస్తే వాటిని రద్దు చేస్తుందని అన్నారు తిరిగి వాటిని సాధించుకోవటానికి మంగళవారం ట్రేడ్ యూనియన్ సంఘాలతో భారత్ బంద్ సమ్మె నిర్వహించామని పేర్కొన్నారు అంతకుముందు సీనియర్ సిపిఐ నాయకుడు ఐలూరి శ్రీనివాసరెడ్డి స్థూపం ఆవిష్కరణ పున ప్రారంభించారు 30 ఏళ్ళ క్రితం విద్యుత్ ప్రమాదంలో మరణించిన శ్రీనివాసరెడ్డి స్థూపం మదిర రోడ్డు పనుల్లో గత ఆరు నెలల క్రితం స్థూపం నేల కూలిన విషయం తెలిసిందే ఆస్థూపాన్ని మళ్లీ నూతన అంగులతో శ్రీనివాస్ రెడ్డి తనయుడు ఐలూరి రాకేష్ రెడ్డి సహకారంతో నిర్మించి ప్రారంభించారు ఈ సందర్భంగా భాగం హేమంతరావుతో పాటు శ్రీనివాస్ రెడ్డి సేవలను పార్టీ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో వైరా సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబాబు నూతనంగా ఎన్నికైన యామల గోపాలరావు మూట కొండ మిట్టపల్లి రాఘవరావు గారపాటి అశోక్ రేమండ్ల నారాయణ కొండ రామకృష్ణ ఐలూరి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరిన అన్నరపు



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

అఖిల పక్షం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంగం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారుపు వెంకటేశ్వర్లు ప్రభుత్వ ప్రవేట్ సెక్టార్ అధికారులను కోరారు. మండల పరిధిలోని తనికెళ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులతో కలిసి దేశవ్యాప్తంగా బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె లో కార్మికుల యొక్క చట్టాలు అమలు చేయాలని పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. తనికెళ్ళలో ఉన్న గ్రీన్ పాఠశాలతో పాటు, యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లకు సమీక మద్య తెలిపే విధంగా వినత పత్రం అందించారు. అనంతరం మండలంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పెదమల్ల వెంకటేశ్వర్లు ( పివిఆర్) వేములసాంబయ్య, యాస వెంకటేశ్వర్లు,తిలక్, నేతల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను సాధించుకోవాలంటే పోరాటాలే సరైన మార్గం సిఐటీయు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్

### -కనీస వేతన చట్టాన్ని అమలు చేయాల్సి కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శీను

### -జీవో నెంబర్ 282 రద్దు చేయాల్సి సిఐటీయు మండల కార్యదర్శి వష పొంగు వీరన్న

### -తిరుమలాయపాలెం మండలంలో సార్వత్రిక సమ్మె విజయవంతం...

### -మండల కేంద్రంలో జరిగిన సభలో అఖిలపక్ష నాయకుల పిలుపు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

హక్కులు సాధించుకోవాలంటే పోరాటాల తప్ప కార్మికులకు వేరే మార్గం లేదని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లేనని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్(సిఐటీయూ ) జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు పిలుపునిచ్చారు...దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలయపాలెం మండలంలో సమ్మెను విజయవంతం చేశారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మండలంలోని ఎమ్మార్వో ఎండిఓ ఆఫీసులో మీదుగా సెంటర్ వరకు చేరుకున్న తర్వాత, ఖమ్మం బంగ్లా ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలపాటు బెటాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మె దేశవ్యాప్తంగా విజయవంతమైనట్లు ఆయన తెలియజేశారు. అత్యంత ఉత్సాహభరితంగా కార్మికుల సమ్మెలో పాల్గొన్నారని, తమ హక్కుల కోసం పోరాటాలకు రావడానికి కార్మికుల సిద్ధమవుతున్నారని ఈ సమ్మె ద్వారా తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సమ్మె ముఖ్య డిమాండ్స్ నెరవేరేవరకు పోరాటాలు ఆగవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇచ్చే పోరాటాల్లో కార్మికులు అందరూ పాల్గొని తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను తగ్గించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటీయు మండల కార్యదర్శి వసపొంగు వీరన్న మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు పెంచే దానికి తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు చికాగో నగరంలో పోరాటం తో ఎనిమిది



గంటల పని వచ్చిందని ఇప్పుడు ప్రభుత్వాలు దానికి మార్చి మళ్ళీ 10 గంటల పనిని తీసుకొస్తున్నారని,ఇది కార్మికులకు సరైనది కాదని వెంటనే వెనక్కి తీసుకోపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు.

ఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమం తరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ఐద్వా జిల్లా నాయకురాలు సుగుణమ్మ, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు గాదె వరుణ్,పాల్గొని ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ బషీర్, ఎన్ రాము, అంగన్వాడీలు సారిక,శ్వేత, మధ్యాహ్న భోజనం పద్మ, ఉపేంద్ర, ఉప్పలమ్మ, ఆశాలు మోటమర్రి నాగేంద్ర, లతా, సైదమ్మ, గ్రామ దీపికలు మెట్టు స్వరూప రాణి, రాంబాయి బిల్డింగ్ వర్కర్స్ పల్లి రమేష్, కోడి లింగయ్య, హమాలీలు అశోక్, లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొలిచలం స్వామి నెరసుల వెంకటేష్, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, లింగస్వామి, నాయకులు పప్పుల ప్రసాద్ పప్పులు ఉపేందర్ తో పాటుగా మరో 400 మంది పాల్గొన్నారు..

## కూరగాయల ధరల పెరుగుదల... వినియోగదారుల విలవిల...

### - ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు, -పచ్చిమిర్చి రూ.100 చేరువలో

### - ఏ కూరగాయలైనా రూ. 50 పై మాటే, - బెంబేలెత్తుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్) : స్థానిక బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో పాటు కూరగాయల పంటలు ప్రస్తుతం సాగు దశలో ఉండడంతో డిమాండ్ కు తగ్గ సరఫరా లేక కూరగాయల ధరలు కొండెక్కాయి. రైతు దగ్గర పంట లేదు. ఈ కాలం పంట పండదు. కూరగాయల ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. దీంతో సామాన్యుడు వంట గదిలో కూరలు ఉడకకుండానే కుతకుతమంటున్నాయి.



**కూరగాయల ధరలు పైపైకి...**

టమోటా ఎప్పుడు కిలో రూ. 15 నుంచి రూ. 20 లకు మార్కెట్లో లభమయ్యేవి. అలాంటి టమోటా ఇప్పుడు రూ.45 ల నుంచి రూ.60 లకు చేరింది.పది రోజుల క్రితం రూ.45 లు ఉన్న పచ్చిమిర్చి ఇప్పుడు కిలో రూ.80 ల నుంచి రూ. 100 లకు చేరింది. దీంతో వినియోగదారులపై రెండు, మూడు రెట్లు అధిక ధరల భారం పడింది మార్కెట్లో టమోటానే కాకుండా ప్రతి కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సాధారణ రోజుల్లో కిలో రూ. 20 లు పలికే ప్రతి కూరగాయలు ప్రస్తుతం కిలో రూ.40 లు నుంచి రూ. 50 లు, రూ. 10 కు మూడు ఆకుకూరలు కట్టలు సీజన్లో ఇస్తే, ఇప్పుడు రూ. 20 లకు నాలుగు ఆకుకూరలు ఇచ్చే విధంగా చేరాయి. గత రెండు వారాల నుంచి మార్కెట్లో కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి.

**వినియోగదారులకు చుక్కలే...**

సామాన్య మధ్య తరగతి వినియోగదారులు కూరగాయల కొనాలంటేనే బెంబేలెత్తుతున్నారు. రోజురోజుకు కూరగాయలు ధరలు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇకపోతే రోజువారి కూలీలు రోజుకు వచ్చే పైసలు కూరగాయలు కొనుగోలుకే సరిపోతున్నాయని వాపోతున్నారు. డిమాండ్ కు సరిపడా కూరగాయలు నిల్వ లేక ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇతర ప్రాంతాల నుండి కూరగాయలు దిగుమతి చేసుకోవడంతో రవాణా చార్జీల భారం సైతం ధర పెరుగుదల కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# కార్మికులను కట్టు బానిసలుగా మార్చడమే లేబర్ కోడ్‌లు

-సమ్మెతో మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి.
-జీవో 282 ను వెంటనే ఉపసంహరించుకోవాలి.
-పలు ప్రజా సంఘాలతో ర్యాలీ సమ్మె విజయవంతం
-తహశీల్దార్ కి షరతులతో కూడిన వినతిపత్రం.







ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- అఖిలభారత సార్వత్రిక సమ్మె దేశకార్మికుల న్యాయమైన హక్కులను కాపాడేందుకేనని లేబర్ కోడ్ ల వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చడం కోసమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య విమర్శించారు. అంగన్వాడి,ఆశా, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రైతు సంఘం వృత్తి సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ సిఐటియు తదితర రంగాలకు సంబంధించిన అసంఘటిత కార్మికులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. మండల కేంద్రమైన రింగ్ సెంటర్ నందు సమ్మెను చేపట్టారు. అక్కడి నుండి గాంధీ బొమ్మ సెంటర్ రైల్వే స్టేషన్ మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద 10 గంటల పని విధానానికి సంబంధించిన జీవో నెంబర్ 282 తక్షణమే రద్దు చేయాలని నినదించారు.అనంతరం తహశీల్దార్ మన్నే ఉషా శారద కు షరతులతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు సగుర్తి సంజీవరావు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తుందని కార్మికుల సంక్షేమపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశాన్ని విధ్వంసకర పాలన నుండి ప్రజలను రక్షించడానికి సార్వత్రిక సమ్మె గొప్ప శక్తినిస్తుందని కార్మిక సంఘాలు మునుముందు జరగబోయే పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్మికుల హక్కులను సాధించేందుకు ప్రతి కార్మికుడు కంకణం కట్టుకొని ముందుకు కొనసాగాలని అప్పుడే ప్రభుత్వాలు కార్మిక లోకానికి తలవం చుతాయని అసంఘటిత కార్మికుల ఒక్కటై చేయి చేయి కలుపుకుంటూ కథన రంగంలో కదం తొక్కాలని కార్మి కులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల యూనియన్ నాయకులు అంగన్వాడి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణకుమారి, మాధవి, ఆశ కార్యకర్తల నాయకులు సుధారాణి మధ్యాహ్న భోజన నాయకులు పెనరమల్లి ఈమెలమ్మ గ్రామపం చాయతీ కార్మికులు గంతాల నాగేశ్వరరావు,రవీంద్ర, వృత్తి సంఘాల నాయకులు గొర్రాజు రాములు పలు సంఘాల నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, నాగులవంచ వెంకట్రా మయ్య, దూదిగం బసవయ్య, బేతి శ్రీనివాసరావు, చిత్తారు కిషోర్,తరుణ్ పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి- ఏఐటియుసి




కల్లూరు జులై09(సూర్య న్యూస్): కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచాలని, కార్మికుల ఉద్యమాన్ని నీరు కార్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ కల్లూరు లోని జాతీయ రహదారిపై సిపిఐ అనుబంధంగా ఉన్న ఏఐటియుసి ప్రజా సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు లు మాట్లాడుతూ పని గంటలు పెంచడం కార్మిక హక్కులను హరించడమేనని, సమ్మెను అణచివేయడం యజమానుల ద్వారా కార్మిక చట్టాలను ఉల్లంఘించడం నేరం కాకుండా చూడటం కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం నీరు కార్చిందని ప్రజలు రైతులు కార్మికుల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ అనుకూల విధానాలకు అమలు కోసం కసరత్తు చేస్తూ సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని మోదీ ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు విమర్శించాయి. ఇటువంటి అన్ని చర్యలను నిలదీసేందుకు కార్మికులు రైతులకు వ్యతిరేకంగా అమలు చేసే విధానాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ సార్వత్రిక సమ్మె విజయవంతం చేశామని, అన్ని రంగాల కార్మికులు రెవెన్యూ డివిజన్ పరిధిలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఊడల కృష్ణ,చింతపల్లి శ్రీను,ఖమ్మంపాటి ప్రకాష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జానపాటి మల్లేష్, మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్ ల మండల నాయకులు జొన్నలగడ్డ కుమారి, ఐకెపి వివో ఏల సంఘం నాయకులు వేము నాగమణి ,జ్యోతి,మల్లిక, పాఠశాల స్వీపర్ల సంఘం నాయకులు రమ్య, రేవతి, మధ్యాహ్న భోజనం కార్మికుల నాయకులు పాగా సత్యవతి వెంకటలక్ష్మి, అప్సర్ బి రమాదేవి, పద్మ, ఆసుపత్రి కార్మికులు, ప్రమోద్, కోటేశ్వరి, స్వరూప సురేందర్,వంశి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

-ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి
-రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి
-సీపీఎం పార్టీ ,సీఐటీయు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,




కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 9 : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశ వ్యాప్త సమ్మె సందర్భంగాకల్లూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహించారు ఈ సందర్భంగా తన్నీరు క్రిష్ణార్జున రావు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శిం చారు.కనీస వేతనచట్టం,సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీక రణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని రైతు పండించిన పంటకు కేంద్రం గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు కనీసం రోజు కూలి 600 రూపాయలను నిర్ణయించాలని ఉపాధి హామీ పను లను 200 రోజులకు పెంచాలని అన్నారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక గ్రాండ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని సమస్యలు పరిష్కరించి కనీస వేతనం ప్రతి కార్మికులకు 26,000 ఇవ్వాలని మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం అమలు చేయాలని సంగటి తరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ బోర్డ్ కార్డులనువెంటనే విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న క్లెయిమ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రతి కార్మికునికి ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్య క్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు ,నాయకులు ముదిగొండ అంజయ్య ,దోమతొట్టి పుల్లయ్య,మోదుగు వెంకయ్య దేవి వాణిశ్రీ సమాధానం బట్టు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా...



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి జూనియర్ గవర్నమెంట్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బుక్స్ పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ కుమార్ పాల్గొని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసినారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యయొక్క విలువలు, గవర్నమెంట్ చేపడుతున్న విద్య మీద కార్యాచరణ విద్యార్థు లకు వివరించారు . చదువు పరంగా ఎ అవసరం వున్న తప్పకుండ మా నుంచి సాయం చేస్తాము అని తల్లితండ్రుల కష్టం మనుసులో పెట్టుకొని చదువుకొని వున్నతమైన స్థానం లో ఉండి, తల్లితండ్రులు, గురువులు గౌరవం నిలపాలి అని అన్నారు . అనంతరం కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి వివరాలు ఉపాధ్యాలని అడిగి తెలుసుకొని, తగు సూచనలు తెలిపినారు .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , కాంగ్రెస్ నాయకులు చల్లగోళ్ల నరసరావు , టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గాదె చెన్నారావు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజల రాణి , నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఈనెల ఏడో తారీఖున కాకతీయ యూనివర్సిటీ వరంగల్ 23వ స్నాతకోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి బంగారు పతకాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఎంఏ తెలుగు చదివిన భూక్య ప్రమీల అనే విద్యార్థికి తెలుగు విభాగంలో బంగారు పతకాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సమాజంలో మార్గదర్శకులుగా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ చేకూరి రమేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు అతిథి అధ్యాపకులు పేరెల్లి శ్రీను డాక్టర్ రామారావు గంజికుంట్ల పాల్గొన్నారు.

# బోనకల్‌లో కొనసాగిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె

**-కాంగ్రెస్, తెదేపా,సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ పార్టీల సంపూర్ణ మద్దతు**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం మండలంలో కార్మిక సంఘాలు నిర్వహించిన సమ్మె సంపూర్ణంగా కొనసాగింది. బుధవారం కార్మిక సంఘాలు నిర్వహించిన సమ్మెకు కాంగ్రెస్ తెదేపా సిపిఎం, సిపిఐ సిపిఎంఎల్ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపి పెద్ద ఎత్తున బోనకల్ చేరుకొని బంద్ లో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాలను మూసివేశారు. ఖమ్మం నుండి విజయవాడకు వెళ్లే బస్సును ఆపి అఖిలపక్ష పార్టీలు, వివిధ కార్మిక సంఘాలు బోనకల్ లోని బస్టాండ్ సెంటర్ వద్ద ప్రధాన కూడలి ప్రాంతంలో రాస్తారోకో నిర్వహించి బోనకల్ బస్టాండ్ సెంటర్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు నిరసనగా భారీ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలను రద్దు చేసే వరకు తమ పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, ఆ పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల సిపిఐ కార్యదర్శి యంగల ఆనందరావు, బిఆర్ఎస్ మండల కార్మిక సంఘం అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు,తెదేపా మండల నాయకులు నందమూరి సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ముత్తారపు గిరి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీను, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్




సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా, ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత, బోనకల్ ఖమ్మం ఆటో యూనియన్ అధ్యక్షులు బోయినపల్లి పున్నయ్య, అఖిలపక్ష పార్టీల నాయకులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సంపద సృష్టించే కార్మికులకే కలం కార్మికుల మద్దతు**

సంపద సృష్టించే శ్రామికులకే కలం కార్మిక మద్దతు ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అన్నారు. బోనకల్లు లో కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అట్టి ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాల వల్ల జర్నలిస్టులకు కూడా ప్రమాదకరమన్నారు. కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో ఆ సంఘం జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, ప్రధాన పత్రిక పాత్రికేయులు రేగళ్ల శ్రీనివాస్, భూక్య శీను, అఖిల పక్ష పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

**ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గోవిందాపురం ఎల్ గ్రామంలో ఐద్వా, సిపిఎం ఆధ్వర్యంలో 20 ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఏడునూతల లక్ష్మణరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు నల్లమోతు వాణి, కొమ్ము కమలమ్మ, నాయకులు కళ్యాణపు బుచ్చయ్య, కారంగుల చంద్రయ్య, కాటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం వద్ద రోడ్డు ప్రమాదం

**క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించిన డాక్టర్ రాజశేఖర్**

**ఖమ్మం సూర్య వైద్య విభాగం మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టర్ కార్యాలయం వైపు బుధవారం ఉదయం వెళుతున్న ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ క్షతగాత్రున్ని అదే సమయంలో వెళుతున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అందిన సమాచారం మేరకు ఎదులాపురం కు చెందిన పార్ట్ టైం లెక్చరర్ ముసుకు రాజు తన ద్విచక్ర వాహనంపై కలెక్టర్ కార్యాలయం వైపు వెళుతున్నారు. ఇదే సమయంలో ఒక గుర్తు తెలియని కారు ఆయన వాహనం కు సమాంతరంగా వస్తూ అకస్మాత్తుగా గోపాలపురం సమీపంలో వెనుక ఢీకొంది. ఈ ప్రమాదంలో ముసుకు రాజు కింద కిందపడి , కొద్ది దూరం వాహనంతో పాటు తాను కూడా రోడ్డుపై దొర్లిపోయారు. ఇదే సమయంలో తన కారులో ప్రయాణిస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఇది గమనించి , క్షతగాత్రుని వెంటనే తన వాహనంలో తీసుకుని, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి , దగ్గరుండి చికిత్స అందించారు. ప్రమాదంలో క్షతగాత్రుడికి తుంటి ఎముక విరగడంతో పాటు చేతులకు కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా క్షతగాత్రుడు తలకు హెల్మెట్ ధరించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. సమయానికి డాక్టర్ రాజశేఖర్ చూపిన మానవత్వానికి పలువురు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఇటీవల కాలంలో ఈ విధంగా రోడ్డు ప్రమాద బాధితులను డాక్టర్ రాజశేఖర్ ఆదుకుని , చికిత్సలు అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని భారీ ర్యాలీ

**– ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినటువంటి నిరసన కార్యక్రమానికి ముందుగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణం లెనిన్ నగర్ లోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా ఎన్ ఎస్ టి రోడ్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు నుండి కమల మెడికల్ మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కి చేరుకోవడం జరిగింది . ఐ యఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుబహాన అధ్యక్షతన నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడారు . బుధవారం జరుగుతున్నటువంటి దేశవ్యాప్త సమ్మెను ఉద్దేశించి దేశంలో 50 కోట్ల మంది కార్మికులకు పైగా ఈ సమ్మెలో పాల్గొంటున్నారని , 26 కోట్ల మంది రైతాంగం ఈ సమ్మెకు మద్దతు తెలిపిందని అన్నారు . ఇకనైనా కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక , రైతు వ్యతిరేక,నల్ల చట్టాలను రద్దు చేయాలని , ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని , ఔట్సోర్సింగ్ , కాంట్రాక్ట్ బేసిక్ , అంగన్వాడి , ఆశా వర్కర్ల , గ్రామపంచాయతీ వర్కర్స్ లాంటి వారికి కేంద్ర ప్రభుత్వం , ఉద్యోగ భద్రత కల్పించాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , సుప్రీంకోర్టు తీర్పున అమలు చేయాలని అన్నారు . ఈ దేశంలో ఉన్నటువంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ , దేశంలో ఉన్నటువంటి కార్మికుల మీద సవితి తల్లి ప్రేమని కూడా చూపించడం లేదని వారు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు . కార్మికుల మీద రొమ్ములు విరిచిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని , ఇదేవిధంగా ఒంటెద్దు పగడాలు పోతే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని వారు విమర్శించారు . ఈ కార్యక్రమంలో ఐ యఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న , ఐ యఫ్ టి యు జిల్లా నాయకులు గౌని మోహన్ రావు , గుగులోత్ పటేల్ , బోడ నాగేశ్వరరావు , కే మాధవరావు , శిరోమణి , ప్రశాంతి , రేణుక , జాన్ రెడ్డి , సైదారావు , దేవదాస్ , సైదులు , న్యూడెమోక్రసీ నాయకులు పాముల మోహన్రావు , పరకాల లక్ష్మి పాల్గొన్నారు .

# రోడ్డుపై బైఠాయించిన సారధి నగర్ మున్నేరు ముంపు ప్రాంత ప్రజలు.......

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





స్థానిక 48వ డివిజన్ లోని పద్మావతి నగర్,వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, సారథి నగర్ ప్రాంత ప్రజలు గత మున్నేరు ప్రవాహంతో సర్వసం కోల్పోయి రోడ్డున పడిన పరిస్థితి! వర్షాకాలం అంటేనే ఆ ప్రాంత ప్రజల గుండెల్లో భయభ్రాంతులను నెలకొంటున్న పరిస్థితుల్లో ఒకవైపు అసంపూర్తిగా ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంతోనే సతమతమవుతున్న తరుణంలో ప్రభుత్వ అనాలోచిత గోళ్ళ పాడు ఛానల్ ఆధునికరణతో ప్రభుత్వ ఆసుపత్రి, నుంచి మామిళ్ళగూడెం ప్రాంతాల మీదుగా వచ్చే మురుగునీరును క్రింది భాగానికి కాకుండా పై ఎత్తు ఎఫ్ సి ఐ గోడౌన్ వైపు మళ్లించే దిశగా చేస్తున్న కాలువ నిర్మాణ పనుల వలన మున్నేరు వరద తోనే అతలాకుతలమైతున్న మా జీవన పోరాటానికి ఈ గోళ్లపాడు ఛానల్ నిర్మాణంతో మా ఇల్లు పూర్తిస్థాయిలో మునిగిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ముకుమ్మడిగా డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బైపాస్ రోడ్డు పై వందలాది మంది నిర్వాసితులు కుటుంబ సమేతంగా మహిళలు, పిల్లలతో రోడ్డుపై నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ సమస్యపై తక్షణమే అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి పునరాలోచన చేసి ప్రజలకు న్యాయం చెయ్యాలని న్యాయం చేయకపోతే వేరాదిమందితో భవిష్యత్తులో రోడ్డుపై బైఠాయించి నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించినారు . ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా, కునుపూరి మహేష్, మధు, మోటే కుమార్, తోకల ప్రభాకర్,ఆకుల సత్యం, నిమ్మల నవీన్, బ్యాటరీ గౌస్, ఎలక్ట్రీషియన్ గౌస్,చేతి శ్రీను, ఉపేందర్, ప్రభాకర్, సాగర్ అయ్యగారు విజయ్,రామకృష్ణ,వెంకటేష్, గురుస్వామి, వీర స్వామి, మేరీ శారద,వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాగ్దానం 12 వేల రూపాయలు ఇవ్వాలి,- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు , రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు జూలై 09 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అందరికి తెలిసిన విషయమే . ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . 10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి . అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థలను రద్దు చేసి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ , సీఐటీయూ (ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ) ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ , రాందాస్ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ బాయ్ , పేరబోయిన మోహన్ రావు , రావుల శ్రీను , బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఎస్ కే సత్తార్ , టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు శ్రీను , నాయకులు లక్ష్మీనారాయణ , టి యు సి ఐ జిల్లా నాయకులు ఘరు రవీందర్ పాల్గొన్నారు .

# ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లో ఓబి కార్మికుల సమ్మె..



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం 29 కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ 4లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ బుధవారం భారత్ బంద్ కు కార్మిక అఖిల పక్ష జాతీయ సంఘాలు రాష్ట్ర సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. మోది ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఐఎన్ టీయూసి సలహా ధారు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ నాయకత్వంలో కేటీపిఎస్ ఓబి కార్మికులు స్వచ్ఛందంగా ఉదయం మొదటి షిఫ్ట్ లొ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు యూనియన్ అధ్యక్షులు ముచ్చా సుధాకర్ అధ్యక్షత వహిస్తూ మోది ప్రభుత్వం అమలు చేయాలను కుంటున్న 4 కార్మిక కోడ్‌ల వలన, కార్మికులకు రావల్సిన కనీస వేతన చట్టం, బోనస్, ఈఎస్ ఐ, ఈపిఎఫ్, 8 గంటలు పని, రద్దు చేస్తూ మార్పులు చేస్తూ, 10 గంటలు పని, అమలు చేస్తూ వారంతపు సెలవులు కూడా లేకుండా కార్మిక హక్కులను పూర్తిగా హరిస్తూ కార్మికునికి తీవ్ర అన్యాయం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. మోది మొండి వైఖరి నశించాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ మాట్లాడారు. ఈ సమ్మెకు భాధ్యత వహించి పిలుపు నిచ్చిన, సింగరేణి ఇల్లందు ఏరియా ఐఎన్ టీయూసి అధ్యక్ష , కార్యదర్శులకు, కొయగూడెం జనరల్ సెక్రటరీ, బ్రాంచ్ సెక్రటర్లకు, సహకరించిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు కత్తుల వెంకటేశ్వర్లు, భూక్యా దసురు, సిహెచ్ రాజు,అంబాల చంద్రమౌళి, బాణోత్ సైదులు, గుగులోత్ శ్రీను, భానోత్ నరేష్(ఖాన), అజ్మీరా భద్రు, మహ్మద్, భూక్యా శ్రీను, బానోత్ శంకర్, గోపి, గణ్యా, ద్వాలియ, నరేష్, పవన్, అన్ని సెక్షన్ల కార్మికులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




పాల్వంచలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ పట్టణంలో కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కార్మిక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ చట్టాల విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, కార్మిక హక్కులను కాలరాసే దుర్మార్గపు చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయింది. దీనిలో భాగంగా పాల్వంచ పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి నటరాజ్ సెంటర్ ,శాస్త్రి బొమ్మ సెంటర్ ,రాజీవ్ గాంధీ మార్కెట్, బస్ స్టాండ్ సెంటర్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి. డిమాండ్స్ తో కూడిన మెమోరాండాన్ని పాల్వంచ మండల తహసిల్దార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్ టియుసి, సిఐటియు, టియుసిఐ, ఐఎఫ్ టియు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ పార్టీల రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ముత్యాల విశ్వనాథం బండి నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబు, దొడ్డ రవికుమార్, ఎం జ్యోతి, తులసి రామ్, నూకల రంగారావు, బానోత్ బాలు నాయక్, ఎన్ భూషణం, షరీఫ్, కల్లూరి కిషోర్,వెంకటేశ్వర్లు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నరహరి నాగేశ్వరావు, శనిగారపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీనివాస్, జి వెంకన్న, కోరే కృష్ణ, జీ రవి,వి రవి,హమాలి వెంకన్న,ఎస్కే రెహమాన్, వై ప్రభావతి, శంకర్, కృష్ణ, సంజీవరావు, రామారావు, బి నాగేశ్వరావు, కే సత్య, వి సత్యవాణి, బి క్రాంతి,కే వెంకటేశ్వర్లు, పి వెంకట్రావు, రాందాస్, జి రమేష్, వి రమేష్,నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఈవోపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

పానిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భూములను కాపాడే ప్రయత్నంలో భాగంగా అల్లూరి జిల్లా పురుషోత్తపట్నంలో ఉన్న 890 ఎకరాల దేవాలయ భూములపై జరుగుతున్న ఆక్రమణలను ఆపేందుకు వెళ్లిన భద్రాచలం ఈవో రమాదేవి పై దాడి జరగడం తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మహిళా అధికారిపై దాడికి పాల్పడటం సిగ్గుచేటని, దేవాలయ భూములను ఆక్రమించిన వారు, ప్రభుత్వ అధికారులపై ఇలా దాడికి తెగబడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఈ దాడికి బాధ్యులైన వారిపై వెంటనే హత్యా యత్నం కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్లే నేడు భద్రాచలం దేవస్థానానికి చెందిన భూములు ఆ రోజుల్లో ఆక్రమణలకు గురయ్యాయని, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులు ఈ భూములను రికవరీ చేయాలనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. ఈవో గతంలోనూ ఈ భూముల రక్షణ కోసం అనేకసార్లు పురుషోత్తంపట్నం వెళ్లిన సందర్భాల్లో కూడ దాడి ప్రయత్నాలు జరిగాయని, అయిన ప్రభుత్వం స్పందించకపోవడం ఈ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇకనైనా తెలుగు రాష్ట్రాల్లో హిందూ దేవాలయ భూములకు సరైన రక్షణ కల్పించాలని, కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేయకుండా, దేవాలయాల భూములు కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని గుర్తిస్తే బాగుంటుందన్నారు. ప్రజలు ఆగ్రహించక ముందే ప్రభుత్వాలు ఈ సమస్య పరిష్కరించాలని లేనియెడల హిందూ దేవాలయ భూముల రక్షణకు హిందువుల పోరాటం తప్పదని ఈ పోరాటంకు బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాల్వంచ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్,గుండు రాజు,గౌని వెంకన్న,దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఈవోపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి




**పాల్వంచ, సూర్య(మేజర్‌న్యూస్)-** భద్రాచలం దేవస్థానం ఈవో లాలుకోట రమాదేవి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి పేర్కొన్నారు. బుధవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలం దేవస్థానం భూముల పై తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మంగళవారం ఆలయ ఈవో రమాదేవి భూములను పర్యవేక్షిస్తుండగా పురుషోత్తం పట్నం గ్రామస్తులు ముకుమ్మడిగా దాడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని, ఆలయ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపర్తి వెంకటాచారితో పాటు ఉపేంద్ర చారి పారిపర్తి వెంకటేశ్వర్లు మస్నా శ్రీనివాసరావు వాసుమల్ల సుందర్రావు దారా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

గుండాల ఎస్సై సైదా రవూఫ్



**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)-** అభివృద్ధిని అడ్డుకుంటున్న నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల ఎస్సై సైదా రవూఫ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవల్లగూడెం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతా మన్నారు. నిషేధిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసుల కు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేయూత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్థంతరం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఉనికిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీలో చేరిన 103 కుటుంబాలు





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ పట్టణం ప్రశాంత్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీలో 103 కుటుంబాలు చేరాయి. పార్టీలో చేరిన ప్రజలతో గ్రామ శాఖ మహాసభ నిర్వహించి 21 మందితో నూతన శాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా ఇరుకు రామారావు- సహాయ కార్యదర్శిగా పగిడిపల్లి సంజీవరావు, కార్మిక సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం ఎన్నుకోవడం జరిగింది. ఈ శాఖ మహాసభలో భారత కమ్యూనిస్టు పార్టీ పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పార్టీ జిల్లా నాయకులు బండి నాగేశ్వరావు ఏఐటీయూసీ పట్టణ, మండల కార్యదర్శులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు.పార్టీ , ప్రజా సంఘాల నాయకులు నిమ్మల రాంబాబు ఎస్కే లాల్ పాషా, జకరయ్య, ఉప్పు శెట్టి రాకేష్, రమేష్, అజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## ఉద్యోగులందరికీ ధన్యవాదాలు

### కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** దేశ వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె జయవంతం అయిందని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో దేశవ్యాప్తంగా ఒక రోజు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందున నిరసనగా అన్ని యూనియన్ల అధినాయక త్వం సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా బుధవారం జరిగిన ఒక్కరోజు సమ్మె లో పాల్గొనీ విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలియజేసారు. అన్ని యూనియన్లు ఐఎన్‌టియూసి, ఏఐటీయూసీ, సీఐటీయూ, టిబిజికేఎస్, ఐఫ్‌టియూ పాల్గొని, అందరి సహాయ సహకారాలతో దేశ వ్యాప్తంగా ఒక రోజు సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేసిన అన్ని యూనియన్ల నాయకులకు, సెంట్రల్ నాయకులకు, బ్రాంచ్ నాయకులకు, ఫిట్ కార్యదర్శిలకు, ఆల్ మైన్స్, సేఫ్టీ, టెంపుల్, కమిటీ మెంబర్స్‌లకు కార్యకర్తలకు, ఉద్యోగులకు, డిఎల్ఆర్ కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మె విజయవంతం అయిందంటే ముఖ్యంగా మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్ల లోఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. వారికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# పని గంటల పెంపును విరమించుకోవాలి

## నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి : సిఐటియు

### మండల కేంద్రంలో ప్రదర్శన




**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** లేబర్ కోడ్ ల అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటలను విరమించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దు చేయడం కోసం లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకే విరుద్ధమైన చర్యాన్ని సిఐటియు విమర్శించింది. దేశంలో ఉత్పత్తి వర్గాలైన కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు దేశ జనాభాలోని అత్యధిక భాగం కేంద్రం బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల సమస్యలను ఎదుర్కొంటున్నారని సిఐటియు తెలిపింది. దేశంలో పేదరికం పెరుగుతుందని సంపద మొత్తం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని జూలై ఆరో తేదీన ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో స్వయానా కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి ప్రస్తావించారని ఇది దేశం యొక్క ఆర్థిక పరిస్థితి దిగజారి పోతుందన్న వాస్తవ పరిస్థితులకు నితిన్ గడ్గరి మాటలు అద్దం పడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల యొక్క ఆదాయాలు గణనీయంగా తగ్గిపోయాయని ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని దీని పర్యావసానమే దేశ ఆర్థిక పరిస్థితి సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని సిఐటియు పేర్కొన్నది .ప్రభుత్వ వైఫల్యాలను ఆర్థిక సంక్షోభాన్ని దేశ ప్రజల నిజమైన సమస్యలను పక్కదారి పట్టించడం కోసమే ప్రజల మధ్య భావోద్వేగాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రెచ్చగొడుతుందని సిఐటియు విమర్శించింది. కార్మిక వర్గానికి న్యాయబద్ధంగా కనీస వేతన చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి పని 200 రోజులకు పెంచీ, కనీస వేతనం రూ 600 లు ఇవ్వాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు సిఐటియు నేతృత్వంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వంగర సతీష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బిలపాటి శంకరయ్య ,సుతారి కాంతారావు ,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి చర్ప సత్యం, వివిధ రంగాల మండల నాయకులు భవాని, సుజాత ,భద్ర కళ, రమాదేవి, తాటి లక్ష్మి, వెంకన్న ,సాంబమూర్తి ,కృష్ణ, సాంబశివరావు ,ధనంజయ్ ఆటో యూనియన్ నాయకులు సాంబశివరావు రంజిత్ లక్ష్మీనారాయ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ తప్పుల సవరణకు గడువు పెంచాలి

## మండలాల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** ఆధార్ కార్డులో ఉన్న తప్పుల సవరణకు గడువు పెంచాలని దరఖాస్తుదారులకు రవాణా ఇబ్బందులు కలగకుండా మండలాల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ తాజా మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ తాజా మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ఆధార్ మెగా శిబిరాన్ని కొత్వాల సందర్శించారు. వందలాది మందిగా తరలివచ్చిన దరఖాస్తుదారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డి వేణుగోపాల్ ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కొరకు, విద్యాభ్యాసానికి, బ్యాంకులో ఖాతాలు తెరిచేందుకు ఆధార్ తప్పనిసరి అని అన్నారు. శిబిరంలో దరఖాస్తుదారులు ఆధార్ కార్డు లోని తప్పుల సవరణ, అడ్రస్ పేరు మార్పిడి, తల్లిదండ్రుల పేర్లు జోడించడం, వంటి సదుపాయాలను శిబిరంలో ఏర్పాటు చేశారని కొత్వాల అన్నారు.



### స్పందించిన అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ)"

ఊహించని విధంగా వందలాదిమంది ఆధార్ కార్డుల సవరణకు వచ్చేస్తున్నారని సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలతో శిబిరానికి వచ్చారని వారికి ఎవరి మండలాలలో వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కొత్వాల అడిషనల్ కలెక్టర్ ను కోరారు, స్పందించిన అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ మండలాల వారీగా శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కందుకూరి రాము, బిసి సంక్షేమ సంఘం నాయకులు కోదుమూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఈఓపై దాడిని ఖండించిన పెద్దమ్మగుడి సిబ్బంది

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) :** భద్రాచలం దేవాలయ భూములలో ఆక్రమణదారులను తొలగించు ప్రక్రియలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి యల్.రమాదేవి పై భూ అక్రమణదారుల భౌతిక దాడి సంఘటనపై పాల్వంచ మండలం, కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో కల శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ధర్మకర్తల మండలి, కార్యనిర్వాహణాధికారి అర్చకులు సిబ్బంది తరపున నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయమునకు సంబంధించిన భూములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో కల వాటిలో భూములలో ఆక్రమణదారులు నిర్మాణములు చేయుచున్న విషయమును తెలుసుకొని నిలుపుదల చేయుటకు, తొలగింప చేయుటకు సదరు దేవాలయ కార్యనిర్వహణాధికారైన ఎల్ రమాదేవి, వారి సిబ్బందితో సహా ఫీల్డ్ మీదికి వెళ్ళగా అక్కడ గుమ్మిగూడిన గ్రామస్తులు వా వాగ్వివాదమునకు దిగి వచ్చిన దేవాలయ సిబ్బంది, కార్యనిర్వాహణాధికారిపై భౌతిక దాడి చేయడం జరిగింది. నేడు కొంతమంది ఆక్రమణ దారులు, అరాచకవాదులను ఆసరాగా చేసుకుని కార్య నిర్వహణ అధికారి పై చేసిన భౌతిక దాడి హేయమైన చర్యని, అటవీక చర్యలు అని ఎవరైతే ఈ దాడికి పాల్పడినారో వారిని తక్షణమే కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఉన్నదన్నారు. అదేవిధంగా బాధ్యులైన వారిని శిక్షించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉన్నదని, అదేవిధంగా ఉద్యోగస్తుల్ని తమ విధులు నిర్వహిస్తున్న క్రమంలో, రామాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడే క్రమంలో అధికారులపై ఉద్యోగులపై అనేకమార్లు ఇటువంటి దాడులు జరగటం చాలా బాధాకరమన్నారు. ఉద్యోగస్తుల్ని వారి విధులకు ఆటంకం కలిగించే ఏ ఒక్కరినీ ఉపేక్షించకుండా వారిపై తక్షణం ప్రభుత్వం చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పెద్దమ్మగుడి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



### నేడు దేవాలయంలో చండీహోమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" గురువారం జరుపబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండిహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించాలని కోరారు.

# దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్ విజయవంతం

## కాపు కృష్ణ, కూసన వీర భద్రం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** దేశవ్యాప్తంగా సార్వత్రిక కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా సింగరేణి బొగ్గు గనుల కొత్తగూడెం జీఎం ఆఫీసు వద్ద సమ్మెలో భాగంగా ఆందోళన చేస్తున్న కార్మికులకు టిబిజికేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు నుండి ఎన్నో పోరాటాలు త్యాగాలు ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ చట్టాలను తీసుకురావటం అత్యంత హేయమైన చర్య, సహించరానిదని తెలిపారు. 10 గంటల పని విధానాన్ని తప్పు పట్టారు. కార్మికుల హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని,దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమోఘం వారి న్యాయమైన డిమాండ్లకు అన్నీ సంఘటిత కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమములో ఐఎన్‌టియూసి రజాక్,చిలక రాజయ్య,అశోక్, గడపా రాజయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మికులకు అభినందనలు**

**ఏఐటీయూసీ నాయకులు**

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** దేశవ్యాప్తంగా జరుగుతున్న కోట్లాదిమంది కార్మికుల సంఘటిత పోరాటాన్ని,సార్వత్రిక సమ్మె తో నైనా కేంద్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి కార్యదర్శి షేక్. షాబిర్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సింగరేణి కొత్తగూడెం ఇల్లందు బంగ్లోస్ వద్ద సమ్మెలో భాగంగా ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వద్దకు వచ్చి మద్దతు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో స్వాతంత్రానికి ముందు నుండి కార్మిక వర్గం అనేక పోరాటాలను చేసి నిర్బంధాలను అనుభవించి ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను తీసుకురావడం సహించరానిదని అన్నారు. శ్రామిక వర్గం దేశానికి సంపాదన సృష్టించే వర్గం అని,కార్మికుడు కన్నెఎర్ర చేస్తే సర్వస్వం ఉత్పత్తి, సంపద ఆగిపోతుందని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడుదారులకు సంపదను కూడబెట్టే పనిలో ఉన్నదని విమర్శించారు.ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటుపరం చేసే దానిలో భాగంగా సింగరేణి బావులను పెట్టుబడుదారులకు వేలం పాటల ద్వారా అప్పుజెప్పడం మానుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ 26 వేలకు తగ్గకుండా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత,ఈ ఎస్ ఐ తదితర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ ఫర్‌లు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో కార్పొరేట్‌లో అన్ని విభాగాల నుండి వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.సిపిఐ నాయకులు బాగం మాధవరావు, ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్,కృష్ణమూర్తి, ఆదిలక్ష్మి,కళ్యాణ్, మాధవి,మణెమ్మ,రాజు, రాజేష్,లక్ పతి,మల్లేష్, వెంకటేశ్వర్లు,రాము, శేఖర్, అన్వర్,విష్ణు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి







**ములకలపల్లిలో కార్మిక వర్గం ఎర్ర దండు కవాతు**

**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి**

**8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి**

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి యూసుఫ్, లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు,ఏఐటియుసి,టియు సిఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి కార్మికుల కడుపు గొట్టే ప్రయత్నం చేస్తుందని కార్మికులు శ్రమను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దార దత్తం శేష అందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, యాజమాన్యం దగ్గర బేరసారాల హక్కు, వేతన పెంపుకు కోల్పోయే పెద్ద ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. 29 కార్మిక చట్టాలు రక్షణ కొరకు కార్మిక వర్గం నిత్యం ఐక్య పోరాటాలలో కార్మికులు పాల్గొనాలని అన్నారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు రోజు కూలి రూ 600 లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి యూసుఫ్ మాట్లాడుతూ.. కార్మిక వర్గం ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను అన్యాయం చేసేందుకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని బిజెపి విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు అయితే భవన నిర్మాణ కార్మికులు తీవ్ర నష్టం జరుగుతుందని పాత కార్మిక చట్టాలను ఎ ా క ు ్ క ల న ు పరిరక్షించేందుకు కార్మికులు ఉద్యామించాలని అన్నారు.స్కీ వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు పెట్టుబడి దారి బడా కార్పొరేట్ దారులకు అనుకూలంగా వ్యవహరించే విధంగా ఉన్నాయని శ్రామికుల కష్టం చెమట చుక్క రక్తపు బొట్టు ను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా చట్టాలను మార్చుతున్నారని కార్మికుల పొట్టా గోట్టే లేబర్ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.రాజ్యాంగ ప్రాథమిక హక్కులను లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు నడుం బిగించి ఫాసిస్టు ప్రభుత్వం పై పోరుకు కార్మిక వర్గం సిద్దం కావాలని అన్నార. బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10 పని గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గానికి రక్షణ గా ఉన్న 29 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దుబ్బ ధనలక్ష్మి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరీ నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే జబ్బర్, సిఐటియు నాయకులు గంటా శ్రీనివాసరావు, ఓరుగంటి శ్రీను,పుల్లరావు,బుగ్గా వెంకట నర్సమ్మ,బుగ్గారపు సత్యనారాయణ,ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడీ నాయకులు నారం సునీత,పువ్వాల శోభారాణి,బైటి మాధవి,పసులేటి శివ లక్ష్మీ,గద్దల మహేష్, పుష్పవతి, పుల్లారావు,వెంకన్న,దాసుల కనక మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**జయప్రదం చేసిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు**

**టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** దేశ వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె జయవంతం అయిందని టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ పేర్కొన్నారు.సమ్మెను జయప్రదం చేసిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. బుధవారం జరిగిన సమ్మె 100% విజయవంతం ఆయన సందర్భంగా అన్ని యూనియన్ల జేఏసీ ధర్నాలో కాపుకృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలన్నారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ సెక్రటరీలు, అశోక్, శివ, రవి వర్మ,, తిరుపతి,పిట్ సెక్రెటరీలు, సూరజ్,ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, అశోక్, అరుణ్,జైపాల్, అమరేందర్, అనుదీప్,అసిస్టెంట్ సెక్రటరీలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రకటన**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.